RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 27 జనవరి 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:199

## సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ జనవరి 26 ;లంగాణలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన పోలీసుల వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అంతకుముందు తెలంగాణ అసెంబ్లీలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. తెలంగాణ అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలిలో గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఇక తెలంగాణ సచివాలయంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ అధికారులు రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహిస్తున్నారు.

## మేడారాన్ని సందర్శించిన న్యూజిలాండ్ మావోరి తెగ ప్రతినిధులు

### గద్దల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన - కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్‌కు చెందిన మావోరి తెగ (Maori Tribes) ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేడారం గద్దల ప్రాంగణంలో మావోరి తెగ వారి సంప్రదాయ నృత్యమైన "హాకా" నృత్యాన్ని వారు ప్రదర్శించారు. హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించే విధంగా చేసే సంప్రదాయ నృత్యంగా ప్రసిద్ధి చెందింది. ఈ నృత్యంలో ముఖభావాలు, శరీర చలనలు అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి. తెలంగాణ-న్యూజిలాండ్ సాంస్క ృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్, క్ష్మ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరి తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను సందర్శించారు. హాకా నృత్య ప్రదర్శన సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేసి వారి ఉత్సాహాన్ని పెంచారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని, ప్రపంచంలోని ఎక్కడైనా ఆదివాసీలు అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని అన్నారు. ఆదివాసీ జీవన విధానం, విశ్వాసాలు ప్రపంచవ్యాప్తంగా ఒకే తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం మావోరి తెగ ప్రతినిధులను గద్దల వద్దకు తీసుకెళ్లి వన దేవతల దర్శనం చేయించారు. సమ్మక్క-సారలమ్మ వన దేవతల వైభవం, చరిత్రను మంత్రి సీతక్క స్వయంగా వారికి వివరించారు. ఈ సందర్భంగా బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి మావోరి తెగ ప్రతినిధులను సన్మానించారు.



## చెన్నూరులో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ





**ప్రజాబలం చెన్నూరు మండల రిపోర్టర్ జనవరి 26 :** మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక,గనులు,ఉపాధి శాఖామంత్రి జి.వివేక్ వెంకట స్వామి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. సోమవారం ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు,స్వేచ్ఛలు కల్పించిందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ,దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు, యువత, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని,చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు,పార్టీ నాయకులు, అధికారులు,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలుజాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



న్యూ ఢిల్లీ జనవరి 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు అట్టహాసంగా కొనసాగాయి ."వందేమాతరానికి 150 ఏళ్లు" ప్రధాన ఇతివృత్తంతో వేడుకలు నిర్వహించారు.. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో వేడుకలు ప్రారంభం కాగా.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భద్రతాబలగాల గౌరవవందనం స్వీకరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం పరేడ్ ప్రారంభమైంది. 6050 మంది సైనికులతో ఈ పరేడ్ నిర్వహించారు. ఇందులో 17 రా(ష్టాలు, 13 కేంద్ర ప్రభుత్వ శకటాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా భారతీయ వ్యోమగామి శుభాన్షు శుక్లాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అశోక చక్ర ప్రదానం చేశారు. గణతంత్ర వేడుకలకు ఐరోపా మండలి అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రిపబ్లిక్ డే వేడుకలకు ప్రధాని మోదీ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ఐదంచెల భద్రతను ఏర్పాటు చేశారు. 30 వేల మంది పోలీసులు, కేంద్ర బలగాలతో భద్రత కల్పించారు. కర్తవ్యపథ్ సమీపంలో 6 కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు.

## టీపీసీసీ సేవాదళ్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ జనవరి 26 ;77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా టీపీసీసీ సేవాదళ్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గీతా రెడ్డి, మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే దానం నాగేందర్, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ వైస్ ఛైర్మన్ ఫేహీం ఖురేషి, బెల్లయ్య నాయక్, సేవదళ్ చైర్మన్ జితేందర్ తదితరులు పాల్గొన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జాతీయ నాయకులకు నివాళులు అర్పించారు..

## ఢిల్లీకి వెళ్లిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్...



ఢిల్లీ లో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారితో కలిసి ఏఐసీసీ అగ్రనేతలతో సమావేశం కానున్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్...సంస్థాగత నిర్మాణం, ఇటీవల ఏఐసీసీ ఇచ్చిన ఉద్యమ.కార్యాచరణ అంశాలు..తాజా రాజకీయ అంశాలపై చర్చించనున్న కాంగ్రెస్ నేతలు..

### మహేష్ కుమార్ గౌడ్ మీనాక్షి నటరాజన్ ల జిల్లాల పర్యటన.

28 నుంచి 31 వరకు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్. మీనాక్షి నటరాజన్ ల జిల్లాల పర్యటన..జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, మహాత్మాగాంధీ పేరు ను తొలగించిన అంశంలో ఏఐసీసీ పిలుపు మేరకు పోరాటం చేస్తున్న కాంగ్రెస్..గ్రామ సభలు పెట్టి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడనున్న కాంగ్రెస్ నాయకులు..నియోజక వర్గాలలో ఒక గ్రామ సభ లో పాల్గొననున్న కాంగ్రెస్ నాయకులు..ఉదయం ఒక గ్రామంలో సాయంత్రం ఒక గ్రామంలో సభలలో పాల్గొననున్న కాంగ్రెస్ నాయకులు..జాతీయ ఉపాధి చట్టం జాబ్ కార్డ్ ల్డర్లతో సమావేశం సహా పంక్తి భోజనం చేయనున్న కాంగ్రెస్ నాయకులు...28న మెదక్, మానకొండురు, 29న వేముల వాడ, ఎల్లారెడ్డి, 30న మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనం సాయంత్రం ఆలేరు నియోజక వర్గంలో గ్రామ సభ, 31న నకిరేకల్, ఇబ్రహీం పట్నం నియోజక వర్గాలలో గ్రామ సభలు..

## చేర్యాల మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎంపీ చామల

సోమవారం చేర్యాల పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.. చేర్యాల మున్సిపాలిటీ కి 15 కోట్లు రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,పల్లా రాజేశ్వర్ రెడ్డి...అనంతరం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అమృత్ పథకంలో భాగంగా చేర్యాల పెద్ద చెరువు కు 3 కోట్ల నిధుల తో అభివృద్ధి కి శంకుస్థాపన చేశారు... ఈ సందర్భంగా ఎంపీ చామల మాట్లాడుతూ...10 సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ దోచుకున్నది తప్ప చేర్యాల ప్రాంతం అభివృద్ధికి ఏమాత్రం నోచుకోలేదని మండిపడ్డారు..

కేంద్ర ప్రభుత్వం తెచ్చినటువంటి అమృత్ పథకంలో భాగంగా చేర్యాల పట్టణాన్ని అభివృద్ధి చేయాలని దిశగా కాంగ్రెస్ లక్ష్యమని పేర్కొన్నారు...చేర్యాల ప్రాంతంన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాజకీయాలు వ్యవస్థలో చాలా ముఖ్యమైనవని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో, పార్టీ నాయకులు,కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాబలం

## 27 జనవరి 2026 మంగళవారం

## రాష్ట్రాలతో గవర్నర్ల పంచాయితీ

దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం గవర్నర్ల తీరుపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కేంద్ర-రాష్ట్ర సంబంధాల మధ్య వారధిగా ఉండాల్సిన గవర్నర్లు, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలతో ఢీ అంటే ఢీ అనే స్థాయికి వెళ్లడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆందోళన కలిగిస్తోంది. భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రానికి అధిపతి గవర్నర్. కానీ, అధికారం మాత్రం ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వానిదే. అయితే ఇటీవల కాలంలో ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్ణాటకలలో గవర్నర్లు అనుసరిస్తున్న తీరు రాజ్యాంగ సంప్రదాయాలను తుంగలో తొక్కేలా ఉందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పుకు గౌరవం ఇవ్వాల్సిన స్థానంలో ఉన్న వ్యక్తులు, రాజకీయ ఏజెంట్లుగా మారుతున్నారా? అనే సందేహాలు కలగక మానవు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 176(1) ప్రకారం, ప్రతి ఏటా మొదటి అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగించడం ఒక తప్పనిసరి ప్రక్రియ. ఈ ప్రసంగం గవర్నర్ వ్యక్తిగత అభిప్రాయం కాదు అది ప్రభుత్వం రూపొందించిన విధాన పత్రం. కానీ, ప్రస్తుత గవర్నర్లు ఈ సంప్రదాయానికి తూట్లు పొడుస్తున్నారు. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి జాతీయ గీతం అంశాన్ని తెరపైకి తెచ్చి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయడం చర్చనీయాంశమైంది. రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించే 'తమిళ్ తాయి వాల్తు' విషయంలో ఆయన వ్యవహరించిన తీరు రాష్ట్ర ప్రభుత్వ హక్కులను ప్రశ్నించడమే అవుతుంది. తమిళనాడు అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించి ప్రసంగించాల్సిన గవర్నర్ మధ్యలోనే వెళ్లిపోయారు. సభలో జాతీయ గీతం పాడాలని కోరినా సభాపతి వినిపించుకోలేదని లోక్‌భవన్ వెల్లడించింది. దేశంలోని అన్ని శాసన సభలలో గవర్నర్ ప్రసంగానికి ముందు జాతీయ గీతాలాపన చేయడం సంప్రదాయంగా కొనసాగుతోందని, స్టాలిన్ సర్కారు మాత్రం ఈ సంప్రదాయాన్ని బ్రేక్ చేస్తోందని పేర్కొంది. దీనికి నిరసనగా గవర్నర్ ఆర్.ఎన్.రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసినట్లు సమాచారం.కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, ప్రస్తుత గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ఇప్పుడు ప్రసంగంలోని కొన్ని భాగాలను కావాలనే వదిలేయడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే అంశాలు ఉండకూడదనే నెపంతో ప్రభుత్వం పంపిన స్క్రిప్ట్‌ను ఎడిట్ చేయడం రాజ్యాంగ విరుద్ధం. తాజాగా కర్ణాటక గవర్నర్ తావర్ చంద్ గెహ్లోట్ కూడా ఇదే బాట పట్టారు. కేంద్రంపై విమర్శలు ఉన్న భాగాలను దాటవేస్తూ ఆయన ప్రసంగించడం, రాష్ట్ర ప్రభుత్వంపై తన ఆధిపత్యాన్ని ప్రదర్శించడమేనని విశ్లేషకులు భావిస్తున్నారు.రాజ్యాంగ పరిషత్ చర్చల్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గవర్నర్ల పాత్రను చాలా స్పష్టంగా వివరించారు. గవర్నర్‌కు సొంతంగా నిర్ణయాలు తీసుకునే అధికారం చాలా పరిమితమని, రాష్ట్ర మంత్రిమండలి సూచనల మేరకే ఆయన నడుచుకోవాలని స్పష్టం చేశారు. సాధారణంగా రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన ప్రసంగ పాఠాన్ని గవర్నర్ చదవడం ఆనవాయితీ. అయితే, గురువారం సభకు వచ్చిన గవర్నర్ గహ్లోత్ ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రతిని పక్కన పెట్టారు. "ఈ రాష్ట్రం ప్రగతి మార్గంలో నడుస్తోంది.. సమావేశాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా" అని కేవలం రెండు లైన్లు మాత్రమే చదివి సభ నుండి వెళ్లిపోయారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే అంశాలు ప్రసంగంలో ఉండటం పట్ల ఆయన ముందుగానే అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.గవర్నర్ తీరుపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్రంగా స్పందించారు. క్యాబినెట్ నిర్ణయాలను గౌరవించకుండా గవర్నర్ రాజ్యాంగ వ్యతిరేక చర్యకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం తయారు చేసిన ప్రసంగాన్ని కాదని, ఆయన సొంతంగా సిద్ధం చేసుకున్న వ్యాఖ్యలు చేయడం చెల్లదని పేర్కొన్నారు. దీనిపై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నామని, అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని సీఎం స్పష్టం చేశారు. గత రెండేళ్లుగా ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగాలను యథావిధిగా చదివిన గవర్నర్, ఈసారి వ్యూహాత్మక మార్పు చేయడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. కేంద్ర-రాష్ట్ర సంబంధాల విషయంలో గవర్నర్ కార్యాలయం రాజకీయ వేదికగా మారుతోందని వారు విమర్శిస్తున్నారు. ఈ పరిణామంతో కర్ణాటకలో పాలక పక్షం, గవర్నర్ మధ్య ఉన్న సంబంధాలు మరింత క్షీణించే అవకాశం కనిపిస్తోంది.బ్రిటిష్ పార్లమెంటరీ విధానంలోని "ది కింగ్ కెన్ డు నో రాంగ్" అనే సూత్రం ఇక్కడ వర్తిస్తుంది. అంటే ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగంలో తప్పులున్నా, ఒప్పిదాలున్నా దానికి బాధ్యత ప్రభుత్వానిదే తప్ప గవర్నర్ది కాదు. కాబట్టి, దానిని యథాతథంగా చదవడం గవర్నర్ బాధ్యత. గవర్నర్లు తమకు నచ్చిన పేరాలను చదివి, నచ్చనివి వదిలేయడం వల్ల సభలో జరిగే ధన్యవాద తీర్మానంపై చర్చ అసంపూర్ణంగా మారుతుంది. ప్రభుత్వం ఏయే అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని భావిస్తుందో, వాటిని గవర్నర్ అడ్డుకోవడం అంటే పరోక్షంగా ప్రజాతీర్పును అడ్డుకోవడమే.గవర్నర్ వ్యవస్థ అనేది కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం కోసం ఉండాలి కానీ, రాష్ట్ర ప్రభుత్వాల పనులకు ఆటంకం కలిగించే స్పీడ్ బ్రేకర్ లా మారకూడదు. గవర్నర్లు ఒక రాజకీయ పార్టీ ప్రతినిధులుగా కాకుండా, రాజ్యాంగ రక్షకులుగా వ్యవహరించాలి. సుప్రీంకోర్టు సైతం గతంలో పలు సందర్భాల్లో గవర్నర్ల పరిధిని గుర్తు చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలతో ఘర్షణ పడటం వల్ల అభివృద్ధి కుంటుపడటమే కాకుండా, సమాఖ్య స్ఫూర్తి దెబ్బతింటుంది. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నవారు వ్యక్తిగత, రాజకీయ ఎజెండాలను పక్కన పెట్టి, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జాతీయ స్ఫూర్తి,సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో యువత ముందుకు కదలాలి


### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు



హైదరాబాద్ జనవరి 26 జాతీయ స్ఫూర్తి,సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో యువత ముందుకు కదలాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ - తెలంగాణ జాగృతి కార్యాలయం జాతీయ జెండా ఎగురవేసారు. అనంతరం కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తిలిపారు.జాతీయ స్ఫూర్తితో,సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో ముందుకు కదలాలని,బీసీ కులగణనపై బీజేపీ కొత్త మోసానికి తెర లేపిందిబీసీల కోసం యుద్ధ భేరి మోగించబోతున్నాము కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణనపై తప్పుడు లెక్కలు చెప్పిందికేంద్ర ప్రభుత్వం చేసే కులగణనపై మనం నమ్మకం పెట్టుకున్నాంకేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కులగణన డాక్యుమెంట్ లో బీసీ అనే కాలమ్ ఎక్కడ లేదుకేంద్ర ప్రభుత్వం బీసీలను అవమానపరిచిందిబీసీ ఉప కులాలను లెక్కించాలని తెలంగాణ జాగృతి డిమాండ్ చేస్తోందన్నారు.బీసీ మేధావులతో మాట్లాడుతున్నాజనవరి 29 వ తేదీన బీసీలు,బీసీ ఉప కులాలు,సంచార జాతులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశాముప్రతి కులం,ఉప కులం ఎంత శాతం ఉంది అనే దానిపై డాక్యుమెంట్ తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ జాగృతి తరపున ఇస్తామన్నారు.2011 లో నాడు కాంగ్రెస్ బీసీలను మోసం చేసినట్లు ఇప్పుడు 2026లో బీజేపీ బీసీలను మోసం చేస్తుందని,కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను తిప్పికొట్టి తెలంగాణ జాగృతి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలన్నారు.

## సంగారెడ్డి,సదాశివపేట పట్టణలకు అతిథి గృహాలు మంజూరు...మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసిన జగ్గారెడ్డి





TURUPU JAYAPRAKASH REDDY (JAGGAREDDY) EX.M.L.A. TPCC Working President SANGA REDDY Constituency - 33 Sangareddy District, Telangana

Endt No.1988 /M(R&B) Cinematography/2026 Dated: 24.01.2026

To,
Sri. Komati Reddy Venkat Reddy Garu,
Hon'ble Minister for Roads and Buildings & Cinematography,
Government of Telangana, Hyderabad.
Lr.No: 1409/Ex-MLA-SRD/2026 Dated: 22-01-2026

KOMATIREDDY VENKAT REDDY
Minister for Roads & Buildings

Respected Sir,

Subject: Sangareddy Assembly Constituency-Request for Sanction of Funds required to take up "Construction of Four Suited Guest House at Sangareddy in Sangareddy Assembly Constituency Regarding.

I wish to inform that, the existing Guest House is located on Sangareddy Nanded Akola Road in Sangareddy Town limits. As the present guest house is located at District Head Quarters the VVIP's, VIP's and other public representatives visit guest house very frequently.

The existing Guest House at Sangareddy is constructed long back and the condition of the building is deteriorating and also the visiting guests are also expressing displeasure regarding condition and facilities of the Guest House.

Hence, construction of new Guest House is very much essential to facilitate the comfort of the visiting VVIP's and VIP's.

An amount of Rs.4.00 Crores is required for Construction of New Four Suited Guest House at Sangareddy.

Therefore, I request you to consider my request and arrange to accord necessary sanction to the work "Construction of Four Suited Guest House at Sangareddy in Sangareddy District".

With regards,

Yours Sincerely,
(T. JAYAPRAKASH REDDY)


**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 26(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి,సదాశివపేట పట్టణాల్లో నూతన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ల నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు కానున్నాయి,సదాశివపేట పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకుంది. ఆ బిల్డింగ్ స్థానం లో రూ. 3.80 కోట్లతో నాలుగు సూట్ రూం లతో కూడిన నూతన గెస్ట్ హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సిద్దం చేశారు,సంగారెడ్డి పట్టణం జిల్లా కేంద్రం కావడంతో వివిఐపి,విఐపి ల తాకిడి ఎక్కువగా ఉంటోంది,ఇప్పుడున్న గెస్ట్ హౌజ్ సరిపోవడం లేదు దీనికి అదనంగా అదే ప్రాంగణంలో నాలుగు సూట్ రూం లతో కూడిన మరో గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.4 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు,జగ్గారెడ్డి స్వయంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇంటికి వెళ్లి ప్రతిపాదనలు అందించారు,జగ్గారెడ్డి ప్రతిపాదనలు ఆమోదించి వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయాలని ఆర్ అండ్ బి ఉన్నతాధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.

## ఒకరికి గాయాలు, మంత్రికి తప్పిన ప్రమాదం

## చైనా మంజాతో చిన్నారి మృతి

హైదరాబాద్ కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చైనా మాంజతో బాలిక మృతి చెందింది. ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వివేకానంద నగర్ సమీపంలో ఘటన జరిగింది. పాప ఒక్కసారిగా అరవడంతో ఆపి చూడగా గొంతుకు మాంజ చిక్కినట్లు తండ్రి గుర్తించాడు. తీవ్ర రక్తస్రావంతో నిష్విక ఆదిత్య (5)ను సమీప ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. కూకట్పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాజధాని అమరావతిలో తొలిసారి రిపబ్లిక్ డే వేడుకలు



అమరావతి జనవరి 26 ;ఏపీలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. రాజధాని అమరావతిలో తొలిసారి రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో ఈ వేడుకలు చేపట్టారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, ఇతర అధికారులతో పాటు రాజధాని రైతులు కూడా పాల్గొన్నారు.అనంతరం పరేడ్‌లో పాల్గొన్న11 దళాల నుంచి గవర్నర్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా రాష్ట్ర ప్రగతిని చాటేలా 22 శకటాలను ప్రదర్శించారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి పునరంకితమవుదాం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్‌రావు గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు



హైదరాబాద్ జనవరి 26 );భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. భారత పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించే దిశగా భారతదేశం గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిన పండుగ వేళ ఈ రోజు అని కేటీఆర్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో.. దేశంలో రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి పునరంకితమవుదామని గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతినబూనుదామని పిలుపునిచ్చారు.రాజ్యాంగాన్ని రూకల్పన చేసిన మహానుభావుల దూరదృష్టిని, వారు మనకు అప్పగించిన విలువలను స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నదని హరీశ్‌రావు అన్నారు. ఆ విలువలు కాపాడుకుంటూ, దేశ సమగ్రతను రక్షించేందుకు ప్రజలంతా ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు.

## MGNREGA పైన కేంద్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ ర్యాలీలో పాల్గొన్న: ఎంపీ చామల



జనగామ నియోజకవర్గం: జనగామ మండలంలోని ఓబుల్ కేశవ్ పురంలో NRGES పైన కేంద్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, AICC కార్యదర్శి తమిళనాడు మాజీ పార్లమెంట్ సభ్యులు విశ్వనాథన్ గారితో కలిసి బారి ర్యాలీ నిర్వహించారు.ఎంపీ చామల మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి.వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి.ప్రజలకు ఉపాధి హక్కు, పంచాయతీలకు పాలనా హక్కులు తిరిగి కల్పించాలి.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తూ, గ్రామ పంచాయతీలకు రాజ్యాంగ బద్దంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేసింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (మన్ రేగ) స్థానంలో తీసుకొచ్చిన ‹వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం (వీబీ జీ రామ్ జీ) గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది.ఈ చట్టం ద్వారా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రమాదకరమైన విధాన మార్పులను పూర్తిగా తిరస్కరిస్తున్నాం.వీబీ జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చిన మార్పులు...1. ‹ఉపాధి హక్కు› పథకం వలన గతంలో ప్రజలు సంవత్సరానికి 100 రోజుల పని హక్కు ఉండేది. ఇప్పుడు వీబీ జీ రామ్ జీ చట్టం వల్ల కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసి బడ్జెట్ కేటాయిస్తేనే ప్రజలకు పని లభిస్తుంది.2. గతంలో ఏ గ్రామీణ ప్రాంతంలోనైనా పని కోరే వీలుండేది. ఇప్పుడు వీబీ జీ రామ్ జీ చట్టం కింద కేంద్రం ఎంపిక చేసిన పంచాయతీల్లో మాత్రమే పని చేయాల్సి ఉంటుంది.3. గతంలో ఏడాది పొడవునా ఉపాధి కల్పించేవారు. ఇప్పుడు వ్యవసాయ సీజన్లో 60 రోజుల పనులపై నిషేధం విధించారు. దీని వల్ల కూలీలకు పని అవకాశాలు తగ్గి తక్కువ వేతనాలకు పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు లక్కావత్ ధనవతిరి, జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరు ప్రతాపరెడ్డి, ఆర్టిఏ నెంబర్ అభి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు.

## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన అధ్యక్షులు మమ్మద్ రఫీక్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సోమవారం రోజున వేములవాడ పట్టణంలోని టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించడం జరిగింది. రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని టీయూడబ్ల్యూజే హెచ్ 143 వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మమ్మద్ రఫీక్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రఫీక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు ఆంగ్లేయులతో కొట్లాడి తమ అమూల్యమైన ప్రాణాల అర్పించి స్వాతంత్రాన్ని తీసుకువచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్వాతంత్రం అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో రాజ్యాంగ రూపకల్పన జరిగిందని తెలిపారు. భారత రాజ్యాంగం అమలైన రోజు 26 జనవరి నాటికి 77వ రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో రచించి తమ హక్కుల సాధన కోసం పోరాటం చేసే ఆయుధాన్ని భారత పౌరులకు ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెంజు ప్రధాన కార్యదర్శి అజీమ్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జితేందర్రావు, సీనియర్ జర్నలిస్టు సయ్యద్ రసూల్, నేరెళ్ల కమలాకర్, షేక్ రియాజ్, దేవరకొండ ప్రసాద్, పంపరి నాగరాజు, విష్ణు, గంగాధర్, దెబ్బెటి ప్రవీణ్, షబ్బీర్, వేణు, జబ్బార్, ఆసిన్, షాహిద్, సాయి, కమటాల విజయ్, జునైత్, శ్రీధర్, నైముద్దీన్ ఇమ్రాన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజన్న ఆలయ ఉద్యోగులకు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డులు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ప్రముఖ శైవ క్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఈ అవార్డులను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే చేతుల మీదుగా సిరిసిల్ల పరేడ్ మైదానంలో అవార్డులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు గోపన్న గారి గణేష్, ఈ ఈ రాజేష్, డి ఈ రఘునందన్, ఏ ఈ ఓ. జి. అశోక్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ యాదవులను బెస్ట్ ఎంప్లాయ్ అవార్డులతో సత్కరించారు. అవార్డులు అందుకున్న అనంతరం ఆలయానికి వచ్చిన ఉద్యోగులను రాజన్న ఆలయ ఈవో రమాదేవి శుభాకాంక్షలు తెలియజేసి, వారి సేవలను అభినందించారు. ఈ అవార్డులు ఆలయ ఉద్యోగుల్లో మరింత సేవాభావం, బాధ్యతాయుతమైన పనితనాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.



# రాజన్న ఆలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమేశ్వర సదన్ వసతిగృహంలోను, అలాగే శ్రీ రాజరాజేశ్వర సంస్కృత పాఠశాలలోనూ ఆలయ కార్యనిర్వాహాధికారి రమాదేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ సిబ్బంది ఈవో రమాదేవికి గార్డ్ ఆఫ్ ఆనర్ అందజేశారు. అనంతరం ఆలయ ఉద్యోగులు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ పలువురు ప్రసంగాలు చేసి, దేశ స్వాతంత్రం, రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించారు. అలాగే శ్రీ రాజరాజేశ్వర స్వామి సంస్కృత పాఠశాలలో విద్యార్థులకు క్రీడలు నిర్వహించగా, విద్యార్థులు ప్రసంగాలు చేసి, సంస్కృతి కార్యక్రమాలుగా నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ క్రీడ పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఆలయ ఈవో రమాదేవి చేతుల మీదుగా మేమెంటోల ను అందజేయడం జరిగింది. ఈ వేడుకలలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు, సంస్కృత పాఠశాల విద్యార్థులు, వేములవాడ పట్టణ పుర ప్రముఖులు, రాజన్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ స్వామివారి లడ్డు ప్రసాదం, పులి రను ఏర్పాటు చేసి పంపిణీ చేశారు.

## ఏషియన్ గేమ్స్ ట్రయల్స్ లో 'శ్రీ అగస్త్య' విద్యార్థినికి రజత పతకం

కాకినాడ, జనవరి 26:- శ్రీ అగస్త్య పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న వై.శ్రావ్య గీతిక రాజస్థాన్ లోని జైపూర్ లో జరిగిన 2వ ఫెడరేషన్ కప్ 2025-26, 3వ కిడ్స్ ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్ ఓ 20వ ఏషియన్ గేమ్స్ ఓపెన్ సెలెక్షన్ ట్రయల్స్ టైక్వాండో (కేటగిరీ 29కేజీ) బాలికల విభాగంలో రజత పతకం సాధించినట్లు శ్రీ అగస్త్య ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ డి.నాగేశ్వరరావు (డిఎన్ఆర్) తెలిపారు. స్థానిక శాంతినగర్ లోని శ్రీ అగస్త్య స్కూల్ వశిష్ఠ క్యాంపస్ లో సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో 20వ ఏషియన్ గేమ్స్ ఓపెన్ సెలెక్షన్ ట్రయల్స్ లో రజత పతకం సాధించిన వై.శ్రావ్య గీతికను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ నెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు జైపూర్ ఎస్ఎంఎస్ స్టేడియంలో జరిగిన టైక్వాండో ఓపెన్ సెలెక్షన్ ట్రయల్స్ లో వై.శ్రావ్య గీతిక క్యాడెట్ అండర్-29 కేజీ కేటగిరీలో పాల్గొని రజత పతకం సాధించడం పట్ల శ్రీ అగస్త్య ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ డి.శ్రీపల్లవి హర్షం వ్యక్తం చేసి మాట్లాడుతూ శ్రీఅగస్త్య విద్యాసంస్థల కరస్పాండెంట్ డి.నాగేశ్వరరావు (డిఎన్ఆర్) సూచనల మేరకు విద్యార్థులను విద్యతో పాటు ఆటపాటలు, సాంస్కృతిక రంగాలలో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. టైక్వాండో ఓపెన్ సెలెక్షన్ ట్రయల్స్ లో పతకం సాధించిన వై.శ్రావ్య గీతికను, కోచ్ హరికృష్ణ, విద్యార్థిని తండ్రి మురళీకృష్ణలను శ్రీ అగస్త్య ఎడ్యుకేషనల్ సొసైటీ కో-ఆర్డినేటర్ అల్లుమల్లు పెలియ, క్యాంపస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## సంగారెడ్డిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ప్రావీణ్య







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 26 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి వివరాలను సంక్షిప్తంగా వివరించారు,వేడుకల్లో భాగంగా డీఆర్డీఓ, హౌసింగ్, వైద్య ఆరోగ్య శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అగ్నిమాపక శాఖ, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ, పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో శకట ప్రదర్శనలు నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు,ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ప్రశంసా పత్రాలను అందజేశారు,పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ఆరు పాఠశాలలకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఉత్తమ శకటాలుగా ఎంపికైన డీడబ్ల్యూఓ, డీఆర్డీఓ, జిల్లా రవాణా శాఖ, పోలీస్ శాఖలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు,కులాంతర వివాహాలు చేసుకున్న 41 జంటలకు ఒక కోటి రెండు లక్షల 50వేల రూపాయల చెక్కును అందజేశారు. తొమ్మిది మంది దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు పంపిణీ చేశారు. వీరిలో ఐదుగురికి ల్యాప్టాప్లు, ఒకరికి ట్యాబ్, ముగ్గురికి 5జీ మొబైల్ ఫోన్లు అందజేశారు,అనంతరం జిల్లా కలెక్టర్, టి జి ఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి లువివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి పరిశీలించారు,ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవిన్యూ డివిజనల్ అధికారులు రాజేందర్, దేవుజా, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ ఐక్యతకు, ప్రగతికి మూలం రాజ్యాంగం రిపబ్లిక్ దినోత్సవ వేడుకలలో మేకల మల్లి బాబు యాదవ్





**ఇల్లందు ప్రతినిధి జనవరి 26 (ప్రజాబలం)** భారతదేశం ఐక్యత, బడుగు బలహీన వర్గాల సంక్షేమం దేశ ప్రగతికి పునాది భారత రాజ్యాంగమని, రాజ్యాంగానికి అనుగుణంగా ప్రతి భారతీయ పౌరుడు నడుచుకోవాల్సిన అవసరం ఉందని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు కామేపల్లి మండలం కొమ్మి నేపల్లి, పండితాపురం గ్రామంలోని అంబేద్కర్ సెంటర్లో 77 వ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి మరియు గ్రామపంచాయతీ కార్యాలయంలో పశు వైద్యశాలలో, పిఎసిఎస్ ఆఫీసు వద్ద, రైతు వేదిక, ఉన్నత పాఠశాల లో జరిగిన రిపబ్లిక్ దినోత్సవం వేడుకలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్, పిఎసిఎస్ ధనియాకుల హనుమంతరావు మాట్లాడుతూ దేశంలోని పౌరులందరికీ, ఆర్థిక అసమానతల సామాజిక పరిరక్షణ బాధ్యతతో సమాన హక్కులు కల్పించడమే రాజ్యాంగ లక్ష్యం అని, కానీ స్వాతంత్రం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు అవుతున్నప్పటికీ, దళితులు బడుగు కులాల పరిస్థితి మెరుగు పడకపోవడం మన దురదృష్టమని అభివృద్ధి అంటే శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోగతి మాత్రమే కాదు రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించినట్లుగా ప్రతి వ్యక్తికి సామాజిక ప్రాథమిక హక్కుల పరిరక్షణ హక్కు, ఆర్థిక సమానత్వం కల్పించకుండా కొంతమంది రాజ్యాంగాన్ని పెద్దత్రోవ పట్టిస్తున్నారని, దీనివలన ఆర్థికంగా లేనివారు, ఇంకా లేనివారిగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలంతా రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శి శంకర్, పిఎసిఎస్ కార్యదర్శి ముత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ లు కొమ్మినేని శ్రీను, దారావత్ లాలు ధనియాకుల మాధవరావు జక్కంపూడి వెంకటేశ్వర్లు, రాంచంద్రు, మోదుగు రాము బొగ్గారపు వెంకటేశ్వర్లు, షేక్ రబ్బానీ పాషా,శీలం పుల్లయ్య బండి ఉపేందర్, పాటిబండ్ల ప్రసాద్, గుగులోత్ రవి, భూక్య నాగేంద్రబాబు బాధవత్ నాగరాజు, మద్దినేని రమేష్ బాబు, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు,దేరంగుల తిరపయ్య, గుండ్ల ఏసోబు నీరుడు ఏడు కొండలు , రాయల నాగశంకర్ మంద రవి, మోదుగు ఆనందరావు మరియు గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు, సిబ్బంది, పశువైద్య సిబ్బంది, అధికారులు అనధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వెల్గటూర్ బిజెపి మండల అధ్యక్షుడు గోపతి జనార్ధన్



**ప్రజాబలం జగిత్యాల జిల్లా ప్రతినిధి జనవరి 26 :** జగిత్యాల లోని వెల్గటూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గోపతి జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది.సోమవారం ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గోపతి జనార్ధన్ మాట్లాడుతూ...స్థానిక మండల కేంద్రంలో జెండా కార్యక్రమం నిర్వహించి ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు,పాల్గొన్న వారికి మిఠాయి పంచుతూ,ఘనంగా వేడుకలు నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు,సర్పంచ్ లు,వార్డ్ మెంబర్,బీజెపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కె ఎస్ పి ఆధ్వర్యంలో 10వ తరగతి క్లాస్ గ్రాండ్ టాలెంట్ టెస్ట్




**ఖమ్మం ప్రతినిధి జనవరి 26 (ప్రజాబలం)** కుమ్మర శాలివాహన, ప్రజాపతి వారు పదవ క్లాస్ గ్రాండ్ టాలెంట్ టెస్ట్ ని ఖమ్మం పట్టణం లో కొలిచలం బ్రమ్మయ్య గారి నివాసం లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఖమ్మం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, గుమ్మడిదల వెంకటనారాయణ, చిలివేరు జనార్దన్,శ్రీ మొల్లమాంబ కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల సైదులు పాల్గొని విజేతలకు నగదు, మెడల్స్, బహుమతులు ప్రధానం చేసారు ఇలాంటి గ్రాండ్ టెస్టులు విద్యార్థులకు ఫైనల్ పరీక్షలో మంచి మార్కులు రావటానికి, ఉన్నత చదువులు కు, ఉన్నత ఉద్యోగ అవకాశలు సాధించటానికి ఉపయోగపడతాయి అని అంతే విధంగా ఇలాంటి గ్రాండ్ టెస్ట్ లు క్రమశిక్షణ ని, మంచి నడవడికని, ఉన్నత విలువలను నేర్పుతాయి అని అతిధులు మాట్లాడటం జరిగిందిఇలాంటి గ్రాండ్ టెస్ట్ లు నిర్వహించిన కే ఎస్ పి సభ్యులకు వచ్చిన అతిధులు అభినందనలు తెలియచేసారు ఈ కార్యక్రమం లో దరిపల్లి వీరబాబు దరిపల్లి చంద్రశేఖర్, కొలిచలం గీత, కోడూరు కిరణ్, పొనుగోటి లక్ష్మణ్, ఉపాధ్యాయులు బొడ్డుపల్లి వేణు, గుమ్మడిదల రామకృష్ణ, విలసాగరం వెంకటేశ్వర్లు, చేతరాజుపల్లి జానీ బాబు, సంగెపునరసింహారావు హరినాద్ బాబు




కొలిచలం బ్రమ్మయ్య, విజయ, రమాదేవి, కొలిచిలం నవీన్ కుమార్, సెగ్గెం శ్రీనివాస్, న్యూరాన్ రావి కుమార్, పోరండ్ల కృష్ణ, సిద్దినిపల్లి వీరబాబు, దరిపల్లి వినయ్ కుమార్,అశోక్ విద్యార్థుల తల్లి తండ్రులు, కుల బంధువులు మరియు తదితరులు పాల్గున్నారు

# ఖమ్మం జిల్లాలో పర్యటించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు


## పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ



**ఖమ్మం ప్రతినిధి జనవరి 26 (ప్రజాబలం)** బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం నాడు ఖమ్మం జిల్లాలో పర్యటించారు అందులో భాగంగా ముందుగా ఆయన సత్తుపల్లి నియోజకవర్గంలో ని కల్లూరు మండలం పోచారం గ్రామంలో ఇటీవల మరణించిన మధిర సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు, మధిర మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కట్టా గాంధీ దశ దినకర్మకు హాజరై ఘన నివాళులర్పించారు అనంతరం వారి సతీమణి రాణి తో పాటుగా కుమారులు కట్టా పూర్ణ, సుధీర్, చందు లను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అక్కడ నుండి ఖమ్మం కార్పొరేషన్ పదిహేనవ డివిజన్ అల్లీపురం లో ఇటీవల మరణించిన ఏపూరి రాధమ్మ దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం చింతకాని మండలం బస్వాపురం గ్రామం లో ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించిన మంచాల వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు అలానే అదే గ్రామం లో శతాయుష్కురాలైన సోమ శేషమ్మ ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుమారులు మాజీ సర్పంచ్ సోమ నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లతో మాట్లాడి పరామర్శించారు ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, కల్లూరు మాజీ జడ్పీటీసీలు లక్కినేని రఘు, కట్టా అజయ్ బాబు, కరివేద వెంకటేశ్వరరావు, కనకమేడల సత్యనారాయణ, తాళ్లూరి జీవన్ కుమార్, రావూరి శ్రీనివాసరావు, బిక్కి కృష్ణప్రసాద్, కిలారి రాంబాబు, ఉదయ్, చిత్తారు నాగేశ్వరరావు, మోరంపూడి ప్రసాద్ రావు, బొడ్డు వెంకట్రామారావు, పల్లపోతుల వెంకటేశ్వరరావు, యన్నంశెట్టి అప్పారావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, పొన్నిడి కొండలరావు, వాకదాని కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, దొడ్డా శోభన్ బాబు, రోశయ్య, ఆవుల కొరివి తో సహా మధిర, కల్లూరు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 26(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి,పోలీసు సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు,అనంతరం సిబ్బందికి, సంగారెడ్డి జిల్లా ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. గడిచిన 76 సంవత్సరాల కాలాన్ని పరిశీలిస్తే,దేశవ్యాప్తంగా ఏర్పడిన భౌగోళిక--రాజకీయ పరిస్థితులు, అంతర్గత భద్రతా సవాళ్ల మధ్య కూడా దేశంలో శాంతి భద్రతలు నిలకడగా కొనసాగుతున్నాయని అన్నారు. దీనికి ప్రధాన కారణం భారత రాజ్యాంగం ద్వారా నిర్మితమైన వ్యవస్థతో పాటు, దేశ ప్రజల క్రమశిక్షణ, ఐక్యత, బాధ్యతాయుతమైన భాగస్వామ్యమే అని పేర్కొన్నారు,భారత రాజ్యాంగం అనే పవిత్ర గ్రంథంలో పొందుపరిచిన నియమావళి ఆధారంగానే నేడు కుల, మత భేదాలకు అతీతంగా కేవలం విద్యార్హతల ఆధారంగా ఉద్యోగాలు పొందగలుగుతున్నామని తెలిపారు. పూర్వకాలంలో రాజులు వారి తరతరాలు పాలన సాగించిన పరిస్థితులు ఉండేవని అయితే రాజ్యాంగం అమలులోకి వచ్చిన అనంతరం రాచరిక పాలనకు చరమగీతం పాడి ప్రజాస్వామ్య ప్రభుత్వ వ్యవస్థ ఏర్పడటంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందన్నారు,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు కల్పించిన ఓటు హక్కు ద్వారా ప్రజల చేత ప్రజల కొరకు నాయకులను ఎన్నుకునే అవకాశం కల్పించబడిందని తెలిపారు. దేశంలో ఎన్నో కులాలు మతాలు ఉన్నప్పటికీ మనమంతా ప్రశాంతంగా ఐక్యతతో జీవించగలుగుతున్నామంటే, అందుకు ప్రధాన కారణం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనలేనని అన్నారు,గత ఒక సంవత్సరం కాలంలో తెలంగాణ పోలీసు శాఖకు అనేక సవాళ్లతో కూడిన సంఘటనాత్మక సంవత్సరం గడిచిందని, అదే విధంగా సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ కూడా స్థానిక సంస్థల ఎన్నికలు, వివిధ విపత్తులు, ఇతర అనూహ్య పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని అన్ని సందర్భాల్లోనూ విజయవంతంగా నిర్వహించిందన్నారు. ఇలాంటి సందర్భాల్లో పోలీసు శాఖకు ప్రజల సహకారం ఎంతో కీలకమని, రాబోయే సంవత్సరంలో కూడా ఇదే విధమైన సహకారం అందించాలని కోరుతూ మీ అందరి సమన్వయం,సహకారంతో తెలంగాణ పోలీసు శాఖను దేశంలోనే ఉత్తమ పోలీసు వ్యవస్థగా తీర్చిదిద్దడంతో పాటు,శాంతియుతమైన మరియు సురక్షితమైన సమాజాన్ని నిర్మించుకుందాం అని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సిహెచ్. రఘునందన్ రావ్,సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్,ఏఆర్ డీఎస్పీ నరేందర్,అడ్మినిస్ట్రేటివ్ అధికారి కళ్యాణి, ఎస్?బీ ఇన్?స్పెక్టర్లు కిరణ్ కుమార్, డీసీఆర్?బీ ఇన్?స్పెక్టర్ రమేష్, కంట్రోల్ రూమ్ ఇన్?స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, ఆర్?ఐలు రాజశేఖర్, డానియల్, శ్రీనివాస్, సూపరింటెండెంట్లు అశోక్, అలాగే వివిధ విభాగాలకు చెందిన పోలీసు సిబ్బంది పాల్గొన్నారు,జిల్లా సాయుధ పోలీసుదళ కార్యాలయం,77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సాయుధ పోలీసుదళ కార్యాలయంలో ఎఆర్.డియస్పి. నరేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయగీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.లు రాజశేఖర్, డానియల్, శ్రీనివాస్, ఆర్ ఎస్ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ వన్ టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన ఘనతంత్ర దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి జనవరి 26 (ప్రజాబలం)** ఖమ్మం 77వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక ఖమ్మం బీజేపీ 1టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన మండల కేంద్రంగా 23 డివిజన్ శాంతినగర్ ఏరియా నందు ఘనంగా నిర్వహించుకోవటం జరిగింది. ఈ కార్యక్రమం ని ఉద్దేశించి టౌన్ అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ స్వర్గీయ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి స్ఫూర్తిగా భారత ప్రజల హక్కులు,స్వేచ్ఛ విలువలతో కూడిన రాజ్యాంగం అందరూ గౌరవించాలని అటువంటి విలువలతో కూడిన పాలన భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి సేవమరియు సుపరిపాలన అంత్యోదయ అనునినాదంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను చిట్టచివరి వారికి కూడా అందేలా వారి పాలనను ఆదర్శంగా తీసుకుని అందరూ సేవ భావంతొ మెలగాలని అన్నారు, ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మరియు మండల ప్రభారీ రవి రాథోడ్, జిల్లా నాయకులు బండ్ల రిగాన్ ప్రతాప్, పొట్టిమూతి జనార్దన్, అనగాని రామారావు,మండల నాయకులు పాలేపు రాము, పొట్టిమూతి వాణి, బొడ్ల శ్రీనివాస్, నాగవెల్లి రామచంద్రం, బాలి బిందు, లోడంగి సత్యనారాయణ,మేడ సంపత్,ముమ్మడి నరేష్, మాటేటి స్వప్న,నాగవెల్లి శ్రీనివాస్, నాగవెల్లి ఉదయ లక్ష్మి కలవాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం బీజేపీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**ఖమ్మం ప్రతినిధి జనవరి 26 (ప్రజాబలం)** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వర రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ, దేశ సమగ్రత మరియు అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మండల స్థాయి బీజేపీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరూ కలిసి cభారత్ మాతాకీ జైc నినాదాలతో ప్రాంగణాన్ని రెత్తించారు

# సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 26(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించాలని ఎక్కడా అన్యాయం జరగకుండా సమన్యాయం జరగాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయమని అన్నారు,తెలంగాణ సాధన కోసం అప్పటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఉద్యమాన్ని నడిపారని గుర్తు చేశారు,ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన అనంతరం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా గుణాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని తెలిపారు,మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ప్రజలను మోసం చేస్తూ నట్టేట ముంచుతున్న పరిస్థితి నెలకొందని విమర్శించారు,ఇప్పటికైనా ప్రజల పన నిలబడి సుపరిపాలన అందించాలని కోరారు,ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, మాజీ సీడీసీ చైర్మన్‌లు బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు హక్కీమ్, డా. శ్రీహరి, మందుల వరలక్ష్మి, వేణుగోపాల స్వామి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జరుపుకున్న ప్రజలు

### రసవత్తరంగా గ్రామసభ

### బడా బాబుల వాకిళ్ళ ముందు సిసి రోడ్లు

### ఎస్సీ కాలనీలకు మొండి చెయ్యి

### ఇనాం పట్టా పాస్బుక్కులు ఇప్పిస్తానని మోసం చేసిన గత సర్పంచ్



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 26 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** నియోజకవర్గంలోని వివిధ మండలల ఆయా గ్రామాలలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, జెండా ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు, నియోజకవర్గంలోని పుల్కల్ మండలం ఎస్, ఇటిక్యాల, గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, గ్రామ పంచాయతీ ఆవరణలో, పంచాయతీ కార్యదర్శి అరవింద్,జెండా ఆవిష్కరించారు, అనంతరం గ్రామ సర్పంచి స్వప్న సురేందర్ గౌడ్,అధ్యక్షతన గ్రామ వార్డు మెంబర్లు గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామంలోని పెద్దలు వెలుగు సమైక్య సంఘం మహిళలు, అంబేద్కర్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, గొల్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు మరియు గ్రామంలోని యువజన సంఘాల



నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని గ్రామ సమస్యల పైన చర్చించడం జరిగింది, ముఖ్యంగా స్కూల్ ప్రహరీ గోడ, గ్రామంలోని తమ ఇళ్ళ ముందు ఉన్నటువంటి, డ్రైనేజీ పైన ఆరుగులు నిర్మించుకొని, అలాగే బాత్రూములు కట్టుకొని, గ్రామంలోని సిసి రోడ్లను ఆక్రమించారు, వాటిని వెంటనే తొలగించాలని, గొల్లగడ్డకు ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ పక్కన ఉన్న సంపుకు మరమ్మత్తులు చేపట్టి,



గ్రామంలోని డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని, ముఖ్యంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ సర్పంచ్ నిర్లక్ష్యం వల్ల, ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు కానీ డ్రైనేజీ వ్యవస్థ గాని లేకపోయినా, గ్రామంలోని బడాబాబులు మాత్రం తమ ఇళ్ళ వాకిళ్ళ ముందు, సిసి రోడ్లు వేసుకొని, హాయిగా తిరుగుతున్నారు, అని ప్రజలు గ్రామ సభలో ఆగ్రహం వ్యక్తం చేశారు, అంతేకాకుండా 11వ సర్వేనెంబర్, ఆక్రమణకు గురైన, బిఆర్ఎస్ ప్రభుత్వం,ఏ మాత్రం పట్టించుకోలేదు, మైనార్టీ ముస్లింలు, తమకు స్మశాన వాటిక గురించి, 11వ సర్వే నంబర్లో చూపించాలని అధికారులకు విన్నవించినప్పటికీ, అధికారులు అరకొరగా సర్వే చేసి, ఏమి తేల్చకుండా వదిలేశారు, గ్రామంలోని కులవృత్తుదారులకు ఇచ్చినటువంటి ఇనాం భూములను, గత బిఆర్ఎస్ ప్రభుత్వ సర్పంచ్ భారీగా డబ్బులు తీసుకొని, పట్టాలు ఇప్పిస్తానని,తమను మోసం చేశాడని, ఇప్పటికైనా మీరు స్పందించి వీటన్నింటినీ పరిష్కరించాలని గ్రామ సర్పంచిని ప్రజలు కోరారు, దీనికి సర్పంచి సానుకూలంగా స్పందించి, మంత్రి దామోదర్ రాజనర్సింహ,సహకారంతో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం, ఒక్కొక్కటిగా అన్నిటినీ నెరవేరుస్తానని తెలియజేశారు.....

# ట్యాక్స్ లో భారీ మార్పులు ఆప్షనల్ జాయింట్ టాక్సేషన్

న్యూఢిల్లీ, జనవరి 26 మరికొద్ది రోజుల్లో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టబోతోంది.. ఇప్పటికే బడ్జెట్ కు సంబంధించిన కేటాయింపులు.. ఇతర వ్యవహారాలు పూర్తయినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జాతీయ మీడియాలో బడ్జెట్ కు సంబంధించి ఒక కథనం ప్రసారమవుతోంది. ఈసారి బడ్జెట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త పన్ను విధానాన్ని తెరపైకి తీసుకొస్తున్నట్టు తెలుస్తోంది. మనదేశంలో పన్ను వ్యవస్థను మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో 2020 నుంచి అనేక రకాల మార్పులు తీసుకొస్తున్నారు. 2026 బడ్జెట్లో మాత్రం వివాహితుల కోసం కేంద్ర ప్రభుత్వం సరికొత్తగా “ఆప్షనల్ జాయింట్ టాక్సేషన్ ను తెరపైకి తీసుకురానుంది. ఇప్పటివరకు భార్యాభర్తలు ఒకవేళ ఇద్దరు ఉద్యోగస్తులై.. లేదా భారీగా సంపాదించే వాళ్ళు అయితే.. వారు విడివిడిగా ప్రభుత్వానికి ట్యాక్స్ లు చెల్లిస్తున్నారు. 2026 బడ్జెట్లో మాత్రం కేంద్రం కొత్త ప్రతిపాదన తీసుకొస్తోంది. ఆలూ మగలను ఆర్థిక యూనిట్ గా పరిగణిస్తోంది. భార్యాభర్తలు ఇద్దరు సంపాదిస్తే.. దానిని వారిద్దరూ తమ ఉమ్మడి ఆదాయంగా ప్రకటించవచ్చు. దానిపై పన్ను ను చెల్లించవచ్చు. ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశాలలో ఈ విధానం అమల్లో ఉంది. మన దేశంలో కూడా ఇలాంటి విధానాన్ని అమలు చేస్తే పన్ను చెల్లించే వారు తమ ఆర్థిక ప్రణాళికను మరింత సమర్థవంతంగా రూపొందించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ విధాన గనక అమలులోకి వస్తే భార్యాభర్తల ఉమ్మడి పన్ను మినహాయింపు పరిమితి పెరుగుతూ ఉంటుంది. విడివిడిగా ఉన్నప్పుడు లభించే మినహాయింపుల కంటే.. సంయుక్తంగా ఫైల్ చేసినప్పుడు ఒకేసారి భారీగా మినహాయింపు లభిస్తుంది. దీనివల్ల దంపతుల మీద పన్ను భారం తగ్గుతుంది. అంతేకాదు ఒకే ఐ టి ఆర్ దాఖలు చేయడానికి అవకాశం ఉంటుంది..జాయింట్ ట్యాక్స్ విధానం వల్ల వేతన జీవులకు ప్రామాణిక మినహాయింపులు, ఇతర ప్రయోజనాలు లభిస్తాయి. ఈ విధానం మధ్యతరగతి కుటుంబాలకు ఒక వరంలాగా మారుతుంది. భార్య లేదా భర్త మాత్రమే సంపాదించే కుటుంబాలకు మెరుగైన ప్రయోజనం కలిగిస్తుంది. జాయింట్ ఫైలింగ్ వల్ల పన్ను స్లాబ్ రేటు తగ్గుతూ ఉంటుంది. నీతో పాటు పొదుపు పెరిగే అవకాశం ఉంటుంది. అంతేకాదు కుటుంబాల చేతిలో ఖర్చు చేసుకోవడానికి నగదు భారీగా ఉంటుంది. తద్వారా వినియోగ వ్యవస్థ పెరిగిపోయి.. దేశ ఆర్థిక రంగానికి శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

# ఫర్నిచర్ షాపులో అడగుడుగునా ఉల్లంఘనలు

హైదరాబాద్, జనవరి 26 హైదరాబాద్ నాంపల్లిలో ఉన్న బచ్చాస్ ఫర్నిచర్ దుకాణంలో శనివారం చోటుచేసుకున్న భారీ అగ్ని ప్రమాదం పెను విషాదాన్ని మిగిల్చింది. ఈ దుకాణంలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న యాదయ్య, లక్ష్మి దంపతుల కుమారులు అఖిల్, ప్రణీత్ మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన సమయంలో దట్టమైన పొగ, మంటలు చుట్టుముట్టడంతో ఆ చిన్నారులు గది మూలకు వెళ్లి దాక్కున్నారు. కానీ, గాలి ఆడని స్థితిలో పొగకు ఊపిరాడక వారు అక్కడికక్కడే నిర్జీవంగా పడిపోయారు. అయితే ఆ రోజు బడికి పిల్లలు బతికేవాళ్లేనట. ‘అయ్యో దేవుడా.. బడికి వెళ్తే నా బిడ్డలు బతికేవాళు ’ అంటూ ఆ తల్లిదండ్రులు ఉస్మానియా ఆసుపత్రి వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న తీరు అక్కడి వారిని కన్నీరు పెట్టించింది. ఈ ప్రమాదంలో కేవలం చిన్నారులే కాకుండా.. వారిని కాపాడేందుకు ప్రాణాలకు తెగించి లోపలికి వెళ్ళిన సేల్స్‌మ్యాన్ మహ్మద్ ఇంతియాజ్, ఆటో డ్రైవర్ సయ్యద్ హబీబ్, మరో మహిళ బేబీ కూడా మృత్యువాత పడ్డారు. వాస్తవానికి ఆ ఫర్నిచర్ దుకాణంలోని సెల్లార్ ఒక మృత్యుకుహరాన్ని తలపించింది. వాహనాల పార్కింగ్ కోసం కేటాయించాల్సిన సెల్లార్‌ను యజమాని పూర్తిగా ఫర్నిచర్, ప్రమాదకరమైన రసాయనాలతో నింపేశారు. కేవలం ఒక్క మనిషి మాత్రమే వెళ్లగలిగే సందు మినహా, లోపల ఎటు చూసినా సామగ్రి అడ్డదిడ్డంగా ఉండటంతో మంటలు వ్యాపించినప్పుడు బాధితులు బయటకు వచ్చే దారి దొరకక లోపలే చిక్కుకుపోయారు. ప్రమాదానికి గల కారణాలపై అబిడ్స్ ఏసీపీ ప్రవీణ్ కుమార్ స్పందిస్తూ.. ప్రాథమిక దర్యాప్తులో షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు అంటుకున్నట్లు గుర్తించామన్నారు. అగ్నిమాపక వాహనాలు ఘటన జరిగిన 25 నిమిషాల్లోనే చేరుకున్నప్పటికీ.. సెల్లార్‌లోని గ్రిల్స్, షట్టర్లకు తాళాలు వేసి ఉండటం వల్ల లోపలికి వెళ్లడం కష్టతరమైందని తెలిపారు. నిబంధనలను అతిక్రమించి సెల్లార్‌ను గోదాంగా మార్చినందుకు గానూ, వాచ్‌మెన్ యాదయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు యజమాని సతీశ్ బచ్చాపై పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. జేఎన్‌టీయూ నిపుణుల బృందం ప్రమాద స్థలాన్ని సందర్శించి భవనం పటిష్టతను, ప్రమాద తీవ్రతను పరిశీలించింది. జీహెచ్‌ఎంసీ మరియు అగ్నిమాపక శాఖ ఇచ్చే తుది నివేదికల ఆధారంగా తదుపరి కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. లాభాల కోసం యజమానులు చేసే చిన్న పొరపాట్లు, సామాన్య పేద కుటుంబాల జీవితాలను ఎలా బుగ్గిపాలు చేస్తాయనడానికి ఈ నాంపల్లి ఘటనే నిదర్శనం.

# ముందుకు సాగని అక్రమ ఆస్తుల కేసు

ఒంగోలు, జనవరి 16, వైయస్ జగన్మోహన్ రెడ్డి పై సిబిఐ కేసుల విచారణ ప్రారంభం కాలేదు ఎందుకు? తెలుగుదేశం పార్టీ పట్టుబడడం లేదా?? కేంద్రం పట్టించుకోవడం లేదా? జగన్ విషయంలో బిజెపి సానుకూల వైఖరితో ఉందా? పొలిటికల్ వర్గాల్లో ఇదే ఆసక్తికర చర్చ. అయితే జగన్మోహన్ రెడ్డి పై నమోదైన కేసుల విషయంలో జాప్యం జరుగుతుండడం వెనుక.. చట్టంలో ఉన్న లొసుగులే ప్రధాన కారణం. ఎందుకంటే వరుసగా జగన్మోహన్ రెడ్డి విషయంలో డిశ్చార్జ్ పిటిషన్లు దాఖలు అవుతూనే ఉన్నాయి. అందుకే ఈ కేసు విచారణలో తాత్సారం జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఎంత మాత్రం రాజకీయ కోణం లేదన్నది విశ్లేషకుల మాట. తాజాగా దాల్మియా కంపెనీ దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్ తో ఇది స్పష్టం అవుతోంది.వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారు అన్నది జగన్మోహన్ రెడ్డి పై ఉన్న ఆరోపణ. దానిపైనే 11 సిబిఐ కేసులతో పాటు తొమ్మిది ఈడీ కేసులు నమోదయ్యాయి. జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ కూడా జరిగింది. దాదాపు 16 నెలల పాటు ఆయన రిమాండ్ ఖైదీగా కూడా ఉండిపోయారు. తరువాత బెయిల్ పై బయటకు వచ్చారు. గత 14 సంవత్సరాలుగా ఆయన బెయిల్ పై బయట ఉన్నారు. కానీ ఆయన కేసులు మాత్రం విచారణకు నోచుకోవడం లేదు. దీనికి డిశ్చార్జ్ పిటిషన్లే కారణమని తెలుస్తోంది. అప్పట్లో ఓ 70 మంది వరకు జగన్మోహన్ రెడ్డి కేసుల్లో నిందితులుగా ఉన్నారు. పేరు మోసిన కంపెనీలు సైతం అప్పుడు క్విడ్ ప్రోలో భాగంగా జగన్మోహన్ రెడ్డి కంపెనీలలో పెట్టుబడులు పెట్టినట్లు సిబిఐ అభియోగాలను మోపింది. అయితే జగన్మోహన్ రెడ్డి కేసులతో తమకు సంబంధం లేదని.. తమ పేరును తొలగించాలని కోరుతూ ఎప్పటికప్పుడు పారిశ్రామికవేత్తలు కోర్టుల్లో డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు. దాని ఫలితంగానే జగన్మోహన్ రెడ్డి కేసులు విచారణకు రాకుండా ఆగిపోతున్నాయి అనేది సిబిఐ వాదన.దాల్మియా సిమెంట్స్ సంస్థ డిశ్చార్జ్ పిటిషన్లు దాఖలు చేసింది. తమకు ఎంత మాత్రం జగన్మోహన్ రెడ్డి కేసుతో సంబంధం లేదని కోర్టులో వాదనలు వినిపించింది. అయితే సిబిఐ సైతం గట్టి వాదనలే వినిపించింది. జగన్మోహన్ రెడ్డి కంపెనీలలో దాల్మియా సిమెంట్స్ పెట్టుబడులు పెట్టిందని కోర్టు దృష్టికి తీసుకువెళ్ళింది. భారతి సిమెంట్స్ లో దాల్మియా కంపెనీ పెట్టుబడులు ఉన్నాయని వాదించింది. భారతి సిమెంట్స్ అనేది ముందుగా ఏర్పాటు కాలేదు. రఘురామ సిమెంట్స్ కంపెనీ పేరిట ఉన్న పరిశ్రమను వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత జగన్మోహన్ రెడ్డి కొనుగోలు చేశారు. అయితే అంతకు ముందే రఘురామా కంపెనీలో షేర్స్ కొనుగోలు చేసింది దాల్మియా. అయితే తరువాత భారతీ సిమెంట్ సైతం షేర్స్ కొనుగోలు చేసింది. కానీ భారతీయ సిమెంట్స్ కంటే దాల్మియా ఎక్కువ కోడ్ చేసింది. అంటే రఘురామ సిమెంట్స్ ద్వారా ప్రయోజనాలు పొందాలనుకుంది. అయితే అప్పట్లో క్విడ్ ప్రో లో భాగంగానేదాల్మియా95 కోట్ల రూపాయలు భారతి సిమెంట్స్‌లోపెట్టుబడులుపెట్టింది. అయితే అప్పట్లో దాల్మియా సిమెంట్స్ కొన్ని రకాల పెట్టుబడులు పెట్టడం ద్వారా అప్పటి ప్రభుత్వం నుంచి లబ్ధి పొందింది అన్నది సిబిఐ వాదన. అయితే భారతి సిమెంట్స్ ను ఓ విదేశీ కంపెనీకి విక్రయించారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఇంకా ఉత్పత్తి ప్రారంభం కాక మునుపే భారతి సిమెంట్స్ ను 145 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది విదేశీసంస్థ. అయితేభారతి సిమెంట్స్ లో దాల్మియా కంపెనీ పెట్టిన పెట్టుబడులను ఈ అమ్మకం ద్వాం వచ్చిన మొత్తంతో సెటిల్ చేశారని చెబుతోంది దాల్మియా. అయితేదీనిపై సీబీఐ కోర్టులో దాల్మియా కంపెనీ డిశ్చార్జ్ పిటిషన్ కొట్టివేతకు గురైతే హైకోర్టునుఆశ్రయిస్తుంది. గత14 సంవత్సరాలుగా ఇటువంటి డిస్చార్జ్ పిటిష న్లతోనే జగన్మోహన్ రెడ్డి కేసులు పెండింగ్లో ఉండి పోయాయి. అంతే తప్ప దీనికి రాజకీయ కారణాలు లేవు.

# ట్రంప్ కు ఈయూ షాక్



న్యూఢిల్లీ, జనవరి 26 (న్యూస్ పల్స్) గ్రీన్‌లాండ్ విషయంలో అమెరికా అధ్యక్షుడి వైఖరితో యురోపియన్ యూనియన్(ఈయూ) దేశాలు ఆగ్రహంగా ఉన్నాయి. ఏడాదిగా ట్రంప్ టారిఫ్‌లు, అవమానాలు భరిస్తూ వచ్చిన యురోపియన్ యూనియన్ దేశాధినేతలు.. ఇక సహించేది లేదని షాక్ ఇచ్చారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని హోల్డ్‌లో పెట్టాలని నిర్ణయించారు. ఇదే సమయంలో భారత్‌తో అతిపెద్ద వాణిజ్య ఒప్పందం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. దాదాపుగా చివరి దశకు వచ్చినట్లు తెలుస్తోంది. వివరాలు ఇంకా బహిర్గతం కాలేదు, కానీ గణతంత్ర దినోత్సవం రోజు సంతకం జరిగే అవకాశం ఉంది. ప్రపంచం ఈ అభివృద్ధిని ఆసక్తిగా గమనిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈయూపై కఠినంగా ఉన్నారు. తమతో ఒప్పందాలు చేసుకునేవారు అమెరికా నియమాలకు లొంగాలని, లేకపోతే భారీ సుంకాలు భరించాలని హెచ్చరిస్తున్నాడు. ఇటీవల విడుదల చేసిన కొత్త మ్యాప్‌లో వెనెజువెలా, కెనడా, గ్రీన్‌లాండ్‌ను అమెరికా భూభాగంగా చూపించడం వివాదాస్పదం. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయల్ మాక్రోన్ గ్రీన్‌లాండ్‌పై సూచనలు చేస్తే, ట్రంప్ ఫ్రెంచ్ వైన్, షాంపెయిన్‌పై 200% టారిఫ్‌లు విధించాడు. మాక్రోన్ ప్రతీకారంగా ట్రంప్ సందేశాలు లీక్ చేశాడు. ప్రపంచ శాంతి ఫోరమ్‌లో ఫ్రాన్స్ చేరకపోవడంపై ట్రంప్ ‘ఎంతకైనా చేరకపోతే ఎంత’ అని ఎద్దలించాడు. ఈయూ అమెరికాతో ఉన్న వాణిజ్య చర్చలను ఆపేసింది. ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ భారత్‌ను వేగవంతమైన ఆర్థిక శక్తిగా ప్రశంసించి, తక్షణం వాణిజ్య ఒప్పందం చేసుకుంటామని ప్రకటించింది. ట్రంప్ మొదటి పాలనలో భారత్‌తో సఖ్యతగా ఉన్నాడు. ఇప్పుడు ‘రష్యాతో మిత్రత్వం’పై కోపంగా ఉన్నాడు. భారత్‌పై రివేంజ్ తీర్చుకోవాలని ఇంటీవల చెప్పాడు. భారత్ ఈయూ డీల్‌ను స్వీకరిస్తే అమెరికా టార్గెట్ చేసే అవకాశం ఉంది. భారత్ అమెరికా ఒప్పందాలను పక్కనపెట్టి స్వప్రయోజనాలు కాపాడుకోవాలని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు గ్రీన్‌లాండ్ తర్వాత ట్రంప్ కన్ను పడినది హిందూమహా సముద్రంలోని చిన్న ద్వీపం డెగో గార్సియాపై పడింది. బ్రిటన్ ఆధీనంలో ఉండే ఈ ఐలాండ్‌పై అమెరికా ఆక్రమణ ప్రణాళికలు రహస్యంగా జరుగుతున్నాయని సమాచారం. భారత్ మారిషస్‌కు దీన్ని బదిలీ చేయాలని ప్రయత్నిస్తోంది, అభివృద్ధికి సహకరిస్తోంది. ట్రంప్ దీన్ని అడ్డుకోవాలనుకుంటున్నాడు, బ్రిటన్ ‘తలతిక్క నిర్ణయం’ తీసుకుందని ఆరోపిస్తున్నాడు. ఇది భారత్?మారిషస్ సంబంధాలను ప్రభావితం చేసే అవకాశం. ఈయూ ఆత్మగౌరవాన్ని ప్రయోరిటీ చేసి భారత్‌తో ముందుకు సాగుతోంది. అమెరికా ఒత్తిళ్లను తిరస్కరిస్తూ. భారత్ వివాదాలకు దూరంగా ఉంటూ ఈయూ వంటి పెద్ద మార్కెట్‌తో బలోపేతం కావాలనుకుంటోంది. ట్రంప్ విధానాలు ప్రపంచ వాణిజ్యాన్ని మార్పు చేయవచ్చు, కానీ ఈయూ?భారత్ డీల్ విజయవంతమైతే అమెరికా ఒక్కటే కాకుండా ఇతర దేశాలకు మార్గదర్శకం అవుతుంది. భవిష్యత్తులో ఈ ఉద్రిక్తతలు భారత్ విదేశాంగ వ్యూహాన్ని రూపొందిస్తాయి.

# సింహం సింగిల్ అంటున్న కవిత



హైదరాబాద్, జనవరి26 కల్వకుంట్ల కవిత.. భారత రాష్ట్ర సమితి మాజీ నాయకురాలు, మాజీ ఎమ్మెల్సే. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముద్దుల కూతురు. పదేళ్లు బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నంతకాలం పదవులు అనుభవించిన కవిత.. అధిష్టానం ప్రభుత్వం ఏం చేసినా మిన్నకున్నారు. అధికారం పోగానే, పార్టీలోని గ్రూపు రాజకీయాలు.. తనకు ప్రాధాన్యం దక్కడం లేదన్న విషయం గుర్తొచ్చింది. దీంతో హరీశ్‌రావు, సంతోష్‌రావు టార్గెట్‌గా సొంత పార్టీ నేతలపై విమర్శలు చేశారు. అన్న కేటీఆర్ తీరును తప్పు పట్టారు. దీంతో అధిష్టానం కేసీఆర్ ఆదేశాల మేరకు కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో తెలంగాణ జాగృతి పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా ఆమోదించాలని కోరుతూ చేసిన ప్రసంగంలో బాధతో వెళ్తున్నానని, ప్రజల్లో గెలిచి వస్తానని ప్రకటించారు. ఈ క్రమంలోనే కొత్త రాజకీయ పార్టీ పెడతానని క్లారిటీ ఇచ్చారు. తండ్రి కేసీఆర్ టీఆర్‌ఎస్ స్థాపించిన మొదట్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి అప్పటి వరకు బలంగా ఉన్న కాంగ్రెస్, టీడీపీలకు షాక్ ఇచ్చారు. దీంతో కవిత కూడా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి తరఫున అభ్యర్థులను నిలపాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. సింహం గుర్తుపై తమ అభ్యర్థులను పోటీకి నిలపబోతున్నారు. ఇది జిల్లా, మండల పరిషత్ ఎన్నికలకు కూడా వర్తిస్తుంది. స్వతంత్ర పార్టీ గుర్తు పొందడానికి సమయం లేకపోవడంతో, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తును ఉపయోగించాలని అగ్రనాయకత్వం చర్చలు జరిపి నిర్ణయించింది. ఈ వ్యూహం పార్టీకి క్షేత్రస్థాయిలో గుర్తింపు తెస్తుంది.సింహం చిహ్నం ధైర్యం, ఆధిపత్యాన్ని సూచిస్తుంది. పార్టీకి సరిపోతుంది. మున్సిపల్ ఎన్నికల్లో కొత్త రాష్ట్ర పార్టీలకు ఇలాంటి గుర్తులు పోటీ సాధ్యం చేస్తాయి. ఏఐఎఫ్‌బీతో ఈమేరకు చర్చలు జరిగినట్లు తెలిసింది. ఇది జాగృతికి స్వతంత్ర గుర్తు లేకుండా కూడా ఓటర్ల మద్దతు సేకరించే అవకాశం. ఫలితంగా, స్థానిక సమస్యలపై దృష్టి పెట్టి పార్టీ ప్రభావాన్ని విస్తరించవచ్చు.మున్సిపల్ ఎన్నికల్లో కవిత పోటీతో రాజకీయాలు మారనున్నాయి. కవిత ప్రతిపక్ష లీడర్‌గా అధికార కాంగ్రెస్‌కన్నా.. బీఆర్‌ఎస్‌నే ఎక్కువగా విమర్శిస్తున్నారు. పదేళ్లలో ఆ పార్టీ చేసిన తప్పులను బయటపెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ కూడా జరిగినట్లు అంగీకరించారు. ఇక ప్రాజెక్టుల్లో భారీగా అవినీతి జరిగిందన్నారు. పదేళ్లలో అవినీతి వేళ్లూనుకుపోయిందని విమర్శించారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల్లో కవిత ప్రభావం కాంగ్రెస్ పార్టీకన్నా.. బీఆర్‌ఎస్‌పైనే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే.. మాజీ బీఆర్‌ఎస్ నేత కావడం, బీఆర్‌ఎస్‌లో ఇప్పటికీ కవిత సానుభూతిపరులు ఉన్నారు. తండ్రి కేసీఆర్ కూడా కవితపై ప్రేమ ఉంది.త్వరలో జరుగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కవిత ప్రభావం ఏమేరకు ఉంటుంది.. ఏ పార్టీ ఓట్లు చీలుస్తారు అనేది రాబోయే రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ శాఖలపై ప్రసంగం**

**ప్రభుత్వ పథకాలు, సంక్షేమ వివరాలతో కూడిన శకటాలు, స్టాళ్లు**

**ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు**

**పలువురు లబ్దిదారులకు పరికరాల పంపిణీ**

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి – 26 ( ప్రజాబలం ప్రతినిధి)**గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా క్యాంప్ కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ ల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ భక్తి గీతాలపై విద్యార్థుల నృత్యాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**స్టాళ్లు.. శకటాలు..**

పోలీస్ శాఖ, చేనేత జౌళి శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, అగ్నిమాపక శాఖ, ఎస్డీఆర్ఎఫ్, వ్యవసాయ శాఖ

ఆద్వర్యంలో తమ తమ శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్ళను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కలిసి పరిశీలించారు. వాటి వివరాలను ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

వ్యవసాయ, ఉద్యానవన శాఖ, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, చేనేత ఉ జౌళి శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక శాఖ, రోడ్డు రవాణా శాఖ శకటాలు పూర్తి వివరాలతో అద్భుతంగా తీర్చిదిద్దగా, విశేషంగా ఆకట్టుకుంది. దివ్యాంగుల కోసం స్కూటీ రెట్రోఫిటెడ్ మోటరైజ్డ్ 17, పలువురు విద్యార్థులకు ల్యాప్ టాప్, 5జీ స్మార్ట్ ఫోన్ పంపిణీ చేశారు.

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంఘ రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. ఉత్తమ శకటాలు ప్రదర్శించిన శాఖల అధికారులు, విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన వివిధ శాఖలకు చెందిన 273 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందిచారు.

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా విచ్చేసిన అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఇటీవలే మన జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు అందరి సహకారంతో సజావుగా నిర్వహించుకున్నాము. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు. నేటి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ జిల్లాలో అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మీ ముందు వివరిస్తున్నాను.

**రైతు భరోసా, రుణ మాఫీ**

రైతు భరోసా పథకం కింద 149 కోట్ల 27 లక్షల రూపాయలు లక్ష 26 వేల 278 మంది రైతులకు ఇవ్వడం జరిగినది. రైతు రుణ మాఫీ పథకం ద్వారా 46 వేల 492 రైతులకు.. 370 కోట్ల 75 లక్షల రూపాయల లాభం చేకూరింది.

**మహాలక్ష్మి పథకం**

మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 59 లక్షల జీరో టికెట్లపై మహిళలు ఉచిత ప్రయాణం చేశారు. ఆహార భద్రతా కార్డు కలిగి ఉన్న కుటుంబాలకు రూ.500/- లకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయబడుచున్నది. జిల్లాలో 93 వేల 104 కుటుంబాలు లబ్ది పొందుచున్నారు.

**ఇందిరా మహిళా శక్తి**

ఇందిరా మహిళా శక్తి కింద వేములవాడ, సిరిసిల్ల మున్సిపాలిటీలలో మెప్మా ద్వారా 2 కోట్ల 10 లక్షలతో 102 ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగినది. తొమ్మిది మండల సమాఖ్యల ద్వారా బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం జరిగినది. 2 వేల 837 స్వయం సహాయక బృందాలకు 382 కోట్ల 97 లక్షల తో బ్యాంక్ లింకేజీ రుణాలు ఇప్పించడం జరిగినది. అర్హత గల మైనారిటీ మహిళలకు మొదటి విడతగా 495 కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగినది.

**గృహ జ్యోతి**

ఈ పథకం కింద మార్చి 2024 నుంచి డిసెంబర్ 2025 వరకు 21 లక్షల 65 వేల 626 జీరో బిల్లులు జారీ చేసి, 84 కోట్ల 32 లక్షల రూపాయలను చెల్లించడం జరిగింది.

**ఇందిరమ్మ ఇండ్ల పథకం**

స్వంత ఇంటి కలను నిజం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నది. 7 వేల 408 ఇండ్లు మంజూరు చేయడం జరిగినది. ఒక్క ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్నది. ఇప్పటి వరకు 185 ఇండ్ల నిర్మాణము పూర్తైనది.

**వీటీఏడీఏ ద్వారా రాజరాజేశ్వర దేవస్థానం అభివృద్ధి**

దక్షిణ కాశీగా పేరుగాంచిన రాజరాజేశ్వరస్వామి దేవస్థానం పలు అభివృద్ధి పనులతో ముందుకు సాగుతున్నది. ప్రధాన ఆలయ విస్తరణ, అభివృద్ధి, బద్ది పోచమ్మ గుడి అభివృద్ధి, రోడ్ల విస్తరణ, నిత్య అన్నదాన సత్రం నిర్మాణం, గుడి చెరువు అభివృద్ధి, బోటింగ్ తో పాటు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వారి సహకారంతో నాంపల్లి గుట్ట పైన యుద్ధ విమానం ఏర్పాటు మొదలగు అభివృద్ధి పనులు చేస్తున్నాము. ఇప్పటి వరకు 291 కోట్ల రూపాయలు మంజూరు కాగా, ఇంకా వివిధ అభివృద్ధి పనుల కోసం రూ. 980 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగినది.

**ప్రజారోగ్యానికి భరోసా**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది. రెండు నూతన పీహెచ్ సీ భవనాలు ప్రారంభమైనవి. నాలుగు పీహెచ్ సీలు, 17 సబ్ సెంటర్ భవనాలు ప్రగతిలో ఉన్నవి. ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ ఏడాది 51% ప్రసవాలు జరిగినవి. గర్భవతులు, బాలింతలకు రవాణా, పౌష్టిక ఆహారం, అత్యవసర మందులు, రక్త పరీక్షలు, ఆపరేషన్స్, నవజాత శిశువు సంరక్షణ ఉచితముగా కల్పిస్తున్నాము. జిల్లాలోని ప్రజలందరికీ 24/7 అత్యవసర వైద్య సేవల కొరకు 12 వాహనాలు అందుబాటులోకి తేవడం జరిగినది. తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా 90 రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతున్నది.

**నేతన్నలకు చేయూత**

సిరిసిల్లలోని నేతన్నలకు నేతన్న పొదుపు, నేతన్న భరోసా, నేతన్న భద్రత పథకాలు అమలు చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో రూ.50 కోట్ల కార్పస్ ఫండ్ తో నూలు బ్యాంక్ ఏర్పాటు చేసినది. 6 కోట్ల 22 లక్షల మీటర్ల ఇందిరమ్మ చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల నేత పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అందించింది. కార్మికులకు నిరంతరం ఉపాధి అందుతుంది.

**పారిశ్రామిక ప్రగతి**

జిల్లాలోని అపెరల్ పార్క్ నందు గోకులదాస్ ఇమేజెస్, పంక్చువేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలు 9 కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రారంభించాము. 1 వేయి 900 మందికి ఉపాధి కల్పించడం జరిగినది. 309 ఎకరాలలో ఫుడ్ ప్రొసెసింగ్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడమైనది.

**విద్యా వికాసం**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంలో భాగంగా వేములవాడ నియోజక వర్గానికి 200 కోట్ల తో మంజూరు అయినది. బాలిక సాధికారిక లక్ష్యంతో నడుస్తున్న 13 కేజీబీవీ విద్యాలయాల్లో విద్యార్థులకు ఐఐటీ, నీట్ ఫౌండేషన్ కోర్సు, ఎంసెట్ ఇతర పోటీ పరీక్షల్లో శిక్షణ ఇస్తున్నాం. 486 పాఠశాలలో ఐసీటీ ల్యాబ్స్ కల్పించి ఎఫ్ ఎల్ పీల ద్వారా డిజిటల్ మాధ్యమంలో 38 వేల మంది విద్యార్థులకు బోధించడం జరుతున్నది.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, హాస్టళ్ళలో డైట్, కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం భారీగా పెంచడం జరిగింది. కామన్ డైట్ ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతున్నది. జిల్లాలోని 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన వసతుల కల్పనకై 1 కోటి 81 లక్షల రూపాయలు, అలాగే ప్రయోగశాలల అభివృద్ధికి ఒక్కో కళాశాలకు 50 వేల రూపాయల చొప్పున మంజూరు కాబడినవి.

**తాగునీటి సరఫరా**

సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లాలో నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నాము. ఈ మేరకు సంబంధిత శాఖాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**సన్నాలకు రూ. 500 బోనస్**

ఈ ఖరీఫ్ లో 2 లక్షల 70 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరించి 645 కోట్ల రూపాయలను 49 వేల 8 మంది రైతుల ఖాతాలలో జమ చేయబడినది. రూ. 500 చొప్పున 3 కోట్ల 59 లక్షల రూపాయలను 1 వేయి 541 మంది రైతులకు సన్న రకాల బోనసు కింద చెల్లించడమైనది.

**కొత్త రేషన్ కార్డులు:**

జిల్లాలో 1 లక్ష 94 వేల 415 రేషన్ కార్డులు ఉండగా, 5 లక్షల 71 వేల 958 మందికి ప్రతి నెల 665 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేయబడుతున్నది. జిల్లాలో జనవరి, 2025 నుంచి 22 వేల 68 కొత్త రేషన్ కార్డులు ఇచ్చాము.

**కాటమయ్య రక్షా సేఫ్టీ కిట్లు:**

కాటమయ్య రక్షా సేఫ్టీ కిట్ కింద 1 వేయి 50 మంది గీత కార్మికులకు ఉచితంగా కిట్లు అందించాం.

**ఉచిత చేప పిల్లల పంపిణీ:**

జిల్లాలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల పరిధిలోని 348 చెరువుల్లో 1 కోటి 36 లక్షల చేప పిల్లలను 100% సబ్సిడీపై నీటిలో వదలడం జరిగినది. 5 చెరువులలో 100% సబ్సిడీపై 29 లక్షల 80 వేల మేలు రకాలైన రొయ్య పిల్లలను విడుదలకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగినది.

**మహిళా, శిశు, వృద్దులు, దివ్యాంగుల సంక్షేమం**

వృద్దుల కొరకు జిల్లాలో ఆశ్రమాలు ఏర్పాటు చేసి 41 మందికి సేవలు అందించడం జరుగుతుంది. వృద్దుల డే కేర్ సెంటరును కూడా ప్రారంభించడం జరిగింది. 25 మంది ట్రాన్స్ జెండర్స్ కి గుర్తింపు కార్డ్స్ అందించాము. సఖి కేంద్రం ద్వారా 1 వేయి 364 కేసులు పరిష్కరించడం జరిగినది. దివ్యాంగ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ అందించడం జరిగింది. ఆర్థిక స్వావలంబన పథకం క్రింద దివ్యాంగులకు పెట్రోల్ పంపు ఏర్పాటు చేయడం జరిగినది. 104 మంది దివ్యాంగులకు 96 లక్షల 89 వేల రూపాయలు సబ్సిడీ అందించి స్వయం ఉపాధిని ప్రోత్సహించడం జరుగుతున్నది. అనాథ పిల్లల కోసం నెలకు 4 వేల రూపాయల చొప్పున 112 మందికి మిషన్ వాత్సల్య పథకం క్రింద స్పాన్సర్ షిప్ అందించడం జరిగినది. "ఆరోగ్య లక్ష్మి" లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో 18 వేల 838 మంది 6 నెలల నుంచి 3 ఏండ్ల పిల్లల ఒక్కొక్కరికీ నెలకు 2.5 కి.గ్రా. బాలామృతం ప్యాకెట్, 16 గ్రుడ్లు టేక్ హోం రేషన్ గా అందించడం జరుగుతున్నది. జిల్లాలో 8 నూతన అంగన్వాడీ భవనాలు నిర్మించడం జరిగినది. వేములవాడ లో నూతన ఐసీడీఎస్ భవనాన్ని ప్రారంభించడం జరిగింది.






**చేయూత పెన్షన్లు:**

జిల్లాలో 1 లక్ష 16 వేల 612 మంది వృద్దులు, వితంతువులు, చేనేత, గీత కార్మికులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, టెకేదార్లకు మరియు ఎయిడ్స్, ఫైలేరియా, డయాలసిస్ పేషంట్లకు ప్రతి నెలా 25 కోట్ల 60 లక్షల రూపాయలు చేయూత పెన్షన్ కింద పంపిణీ చేయడం జరుగుతుంది.

**భూ భారతి**

భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 2025లో నూతన భూభారతి చట్టం అమలులోకి తెచ్చి పోర్టల్ ప్రారంభించింది. ఈ చట్టంలో భాగంగా భూమి కొలతల సమస్యల పరిష్కారానికి జిల్లాలో 66 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించడం జరిగినది.

**గ్రామ పంచాయతీల వికాసం:**

గ్రామ పంచాయతీలలో పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ 1 వేయి 203 మంది మల్టీ పర్పస్ వర్కర్లను నియమించి, ప్రతి నెలా రూ.9500/- చొప్పున చెల్లించడం జరుగుతున్నది. జిల్లాలో 9 నూతన జీపీ భవనాలు నిర్మించడం జరిగినది.

**మునిసిపాలిటీల వికాసం:**

సిరిసిల్ల, వేములవాడలో జంక్షన్ల సుందరీకరణ, వివిధ వార్డులలో ఆధునిక మరుగుదొడ్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతున్నది. అమృత్ 2.0 పథకం క్రింద మంచి నీటి సరఫరా అభివృద్ధి పనులు కూడా చేయడం జరగుతున్నది.

**ప్రజా సమస్యల పరిష్కారం:**

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణిలో ఈ సంవత్సరం వివిధ శాఖలకు సంబంధించిన 3074 దరఖాస్తులను పరిష్కరించడం జరిగినది. ప్రజల సమస్యల పరిష్కారమే ముఖ్యమైన ఏకైక లక్ష్యంతో నేను మరియు నా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాము. జిల్లాలోని వివిధ శాఖల ద్వారా నిరంతరంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నాం. ఇందుకు కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు. గణతంత్ర వేడుకల సందర్భంగా మీ అందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ ముగిస్తున్నాను.కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటే శ్వర్లు, రాధాభాయి, డీ ఎస్ పీ నాగేంద్రచారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడలో రాజన్న ఆలయ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం.

**47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు ఇప్పటికే పూర్తయిన సైడ్ డ్రైనేజీ నిర్మాణం.**

**10 కోట్లతో మూల వాగులో, గుడి చెరువులో మురికి నీరు నిల్వ ఉండకుండా పైపులైన్ తో ప్రత్యేక చర్యలు.**

**పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది.**





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎన్నో దశాబ్దాలుగా ఉన్న ప్రధాన సమస్యకు ఇప్పుడు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. గత 50 సంవత్సరాలుగా భక్తులు ఎదురుచూస్తున్న ఆలయ రోడ్డు విస్తరణ పనులు ప్రస్తుతం ముమ్మరంగా కొనసాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టుకు 47 కోట్ల నిధులు కేటాయించగా, పనులు ముమ్మరంగా సాగుతూ, పూర్తి అయ్యే దిశగా కొనసాగుతున్నాయి. ఈ పనుల్లో భాగంగా ఆలయానికి వెళ్లే మెయిన్ రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ నిర్మాణం ఇప్పటికే దాదాపు పూర్తయింది. డ్రైనేజీ వ్యవస్థ పూర్తి కావడంతో వర్షాకాలంలో నీటి నిలువలు, మురికి నీటి సమస్యలు తగ్గే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఆలయం ముందు జరుగుతున్న అభివృద్ధి పనులను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకొని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని రోడ్డు వెడల్పు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.గుడి చెరువులో, మూల వాగులో మురికి నీరు కలవకుండా ఉండేందుకు 10 కోట్ల రూపాయలతో పైప్ లైన్ నిర్మాణం పనులు చేపట్టారు. ఈ పైపులైన్ పనులు పూర్తయితే ఆలయ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధం మెరుగుపడడం తో గుడి చెరువు పవిత్రత కూడా కాపాడబడనుంది. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొడ్డి రాజు, వైస్ చైర్మన్ కనికరప రాకేష్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, పులి రాం బాబు గౌడ్, ముప్పిడి శ్రీధర్, పీర్ మమ్మద్, వలి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంశ పత్రాలు.వేములవాడ రూరల్ పోలీసుల పని తీరు బెష్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ రూరల్ పోలీసుల ఉత్తమ పనితీరుకు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ మహేష్ బి గితే మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ ప్రశంస పత్రాలు అందించారు. వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం, కానిస్టేబుళ్లు రాజశేఖర్, తిరుపతి, వెంకటేశుల ఉత్తమ పనితీరుకు ప్రశంస పత్రాలు అందుకున్నారు. ప్రశంస పత్రాలు అందుకున్న ఉద్యోగులను పై అధికారులు అభినందించారు.

## చరిత్ర సృష్టించింది స్టార్ మా "పొదరిల్లు పెళ్లి రిసెప్షన్ హైదరాబాద్‌లో అదిరిపోయిన ప్రజాదరణ









హైదరాబాద్ జనవరి 26 హైదరాబాద్‌లో ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా ఒక అద్భుతమైన టెలివిజన్ వేడుకను స్టార్ మా నిర్వహించింది. స్టార్ మా బ్లాక్‌బస్టర్ సీరియల్ "పొదరిల్లు" పెళ్లి రిసెప్షన్ ఈవెంట్ ఒక గొప్ప ప్రజా పండుగగా మారి, భారీ సంఖ్యలో అభిమానులను ఆకర్షించింది. వేలాది మంది అభిమానులు తమ అభిమాన టీవీ నటులను ఒకే వేదికపై చూడటానికి తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని ఘన విజయంగా నిలిపారు.నటీనటులు వేదికపై అడుగుపెట్టిన క్షణం నుంచే ప్రాంగణమంతా హర్షధ్వానాలు, చప్పట్లు, కేకలతో మారుమోగింది. ప్రతిరోజూ తెరపై తమ హృదయాలను గెలుచుకుంటున్న పాత్రలను ప్రత్యక్షంగా చూసి, వారు కలిసి వేడుకలు జరుపుకోవడం, ప్రేక్షకులతో మమేకమవడం చూసి ప్రేక్షకులు అమితానందానికి లోనయ్యారు.వవ సందర్భంగా స్టార్ హీరో నిరూపమ్ (డాక్టర్ బాబు) మాట్లాడుతూ"టెలివిజన్‌ను కేవలం స్క్రీన్‌కే పరిమితం చేయకుండా, నేరుగా ప్రజల హృదయాల్లోకి తీసుకెళ్లడంలో స్టార్ మా మరోసారి తాము తెలుగు నంబర్ వన్ ఎంటర్‌టైన్‌మెంట్ ఛానల్ అని నిరూపించింది. ఇంత భారీ ప్రజాదరణ, స్పందన లభించడం ఈ ఈవెంట్‌ను టీవీ ఈవెంట్ల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిపింది. ప్రేక్షకుల భాగస్వామ్యం, భారీ స్థాయి వినోద కార్యక్రమాలకు ఇది ఒక కొత్త ప్రమాణాన్ని ఏర్పరిచింది."స్టార్ మా యాంకర్ ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ"స్టార్ మా టెలివిజన్ శక్తిని, ప్రేక్షకులకు తమ అభిమాన కళాకారులతో ఉన్న భావోద్వేగ అనుబంధాన్ని ఈ ఈవెంట్ చాటిచెప్పింది. కుటుంబాలు, మహిళలు, యువత, పిల్లలు భారీ సంఖ్యలో హాజరై ఈ సాయంత్రాన్ని నిజమైన వినోద, ఐక్యత పండుగగా మార్చారు."నటి ఆమని మాట్లాడుతూ"వాతావరణం పూర్తిగా విద్యుత్‌భరితంగా మారింది. అభిమానులు తమ అభిమాన నటుల పేర్లు ఆగకుండా నినాదాలు చేస్తూ కనిపించారు. చాలామంది తమ ఫోన్లలో ప్రతి క్షణాన్ని చిత్రీకరిస్తూ, దీనిని 'జీవితంలో ఒక్కసారే దొరికే అనుభవం'గా అభివర్ణించారు."బుల్లి తెర మెగా స్టార్ ప్రభాకర్ మాట్లాడుతూ"అద్భుతమైన ప్రదర్శనలు, భావోద్వేగ క్షణాలు, సరదా పరస్పర చర్యలు, అభిమానులతో ప్రత్యేక అనుసంధానం ఈ ఈవెంట్‌లో కనిపించాయి. ఇది తెలుగు టెలివిజన్ చరిత్రలో ఒక బెంచ్‌మార్క్ ఈవెంట్‌గా నిలిచింది .స్టార్ మా "పొదరిల్లు" గ్రాండ్ రిసెప్షన్‌లో ఎక్స్‌ప్రెస్ హరి, గుండె నిండా గుడిగంటలు బాలు, చక్రి, మహాలక్ష్మి తదితర స్టార్ మా నటీనటులు పాల్గొని ఈ వేడుకను మరింత ఘనంగా మార్చారు.

## ఐపిఎం లో ఘనగా రిపబ్లిక్ డే వేడుకలు..

## జెండాను ఎగురవేసిన డైరెక్టర్ డాక్టర్ శివ లీల



హైదరాబాద్ జనవరి 26 ఐపిఎం లో 77 వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనగా జరిగాయి. ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ శివ లీల జెండాను ఎగురవేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ప్రజలందరూ సమానత్వ భావనతో జీవిస్తూ, రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, భారత సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమం లో పరిపాలన అధికారి అనిల్ కుమార్, తెలంగాణ ప్రాంతీయ సిబ్బంది సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రైస్ చాట్ అధ్యక్షుడు షేక్ మెహబూబ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఔర్ నవీన్ కుమార్, సయ్యద్ అక్రమ్. అష్వాక్ హుస్సేన్ యాకూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కోడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరీ ఉత్తమ సేవ పురస్కారం



వికారాబాద్ జనవరి 26 ; 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కోడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరీ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ గా ఆమె అందించిన సేవలకు గాను ప్రభుత్వ లిల్లీ మేరీకి ఈ పురస్కారాన్ని అందజేసింది.

## మలుపులు తిరుగుతున్న సజ్జనార్ వర్సెస్ ప్రవీణ్

హైదరాబాద్, జనవరి26 ఒకప్పుడు రాజకీయ నాయకుల మధ్య విభేదాలు ఉండేవి. రాజకీయ నాయకులు మాత్రమే సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకునేవారు. కానీ, ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ప్రతిపక్ష నాయకులు వర్సెస్ అధికారులు అన్నట్టుగా పరిస్థితి రూపాంతరం చెందింది.భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానంగా కొంతమంది పోలీసు అధికారులను టార్గెట్ చేసేవారు.. వారిని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేసేవారు. అప్పట్లో ఈ తరహా విమర్శలు కాంగ్రెస్ పార్టీ నేతల నుంచి ఎదుర్కొన్న వారిలో పురపాలక శాఖను పర్యవేక్షించిన అరవింద్ కుమార్, అప్పటి చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్, ఇంకా కొంతమంది అధికారులు ఉన్నారు.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. భారత రాష్ట్ర సమితి ప్రతిపక్షంలో ఉంది. ఈ నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అధికార పార్టీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ దర్యాప్తు బృందం ఇప్పటికే హరీష్ రావు, కేటీఆర్ కు నోటీసులు అందించింది. వారిని విచారించింది. కేటీఆర్, హరీష్ రావు ను ప్రత్యేక దర్యాప్తు బృందం విచారించిన నేపథ్యంలో తెరపైకి గులాబీ పార్టీ నేతలు వచ్చారు. ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులను విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందానికి సజ్జనార్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సజ్జనార్ ను ఉద్దేశించి గులాబీ పార్టీ కీలక నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన విమర్శలు చేశారు."ఆరోజు నోటుకు ఓటు కేసులో సజ్జనార్ అధికార దుర్వినియోగం చేశాడని కేసులు.. ఇప్పుడు అదే సజ్జనార్ ఈ కేసు విచారణ చేస్తా అంటున్నాడు.

## సిపిఐ (యం -యల్) ప్రతిఘటన పార్టీ నుండి షాపురం గోపి అలియాస్ మధు బహిష్కరణ



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ జనవరి 26 సిపిఐ (యం -యల్) ప్రతిఘటన పార్టీ నుండి నిజామాబాద్ జిల్లా కార్యదర్శి షాపురం గోపి అలియాస్ మధు ని బహిష్కరించినట్లు సిపిఐ యం -యల్ ప్రతిఘటన పార్టీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. మా పార్టీ సిపిఐ యం -యల్ ప్రతిఘటన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నిర్మించిన రాజకీయ, సిద్ధాంతాల పైన ఆధారపడి పనిచేస్తుంది. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రచించిన డాక్యుమెంట్లకు అనుగుణంగా ఆచరణలో పెట్టి పార్టీని అభివృద్ధి చేయడం జరుగుతుంది.పార్టీ నిర్మాణానికి, పార్టీ పద్ధతులకు, పార్టీ క్రమశిక్షణ నైతిక విలువలకు కట్టుబడని వారిని ఉపేక్షించేది లేదు. తాగుబోతులకు, వ్యభిచారులకు పార్టీలో చోటు లేదు. విప్లవ పార్టీని తాగుబోతుల సంఘం గా మార్చడానికి షాపురం గోపి అలియాస్ మధు తీవ్రంగా ప్రయత్నం చేశాడు. నైతిక విలువలు లేని వారు ఎంతో కాలం పార్టీలో పని చేయలేరు. సిపిఐ ఎంఎల్ ప్రతిఘటన రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ టి. మధుసూదన్ రాజ్ బ్రతికున్న కాలంలో నిజామాబాద్ జిల్లాలో పార్టీని విస్తరింప చేయడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి కానీ సరైన శక్తులు ఆ జిల్లాలో దొరకలేదు, కామ్రేడ్ వినోద్ అన్న నాయకత్వంలో 2000 సంవత్సరంలో నిజామాబాద్ జిల్లాలో పార్టీని రద్దు చేయడం జరిగింది. దీనికి ప్రధాన కారణం అరాచకత్వం. అప్పటినుండి ఇప్పటిదాకా ఆ నిజామాబాద్ జిల్లాలో మా పార్టీ సిపిఐ యం -యల్ ప్రతిఘటన ఉనికి లేదు గత రెండు సంవత్సరాల క్రితం షాపురం గోపి అలియాస్ మధు, బోనుగుల లలిత మరియు ఎస్.కె సైదులు మా పార్టీ సిపిఐ యం -యల్ ప్రతిఘటనలో చేరారు. వీరు పార్టీ నిర్మాణానికి కట్టుబడి పని చేయడం లేదు. వీరు అరాచక వాదులు, వీరికి నైతిక విలువలు లేవు. మొత్తం మందుకు బానిసలు. కేవలం వీరు ప్రతిఘటన పార్టీ పేరు చెప్పుకొని వసూళ్లకు పాల్పడుతున్నారు. వీరిని ఎన్నోసార్లు మందలించడం జరిగింది. షాపురం గోపి అలియాస్ మధుకు కనీస రాజకీయ అవగాహన, రాజకీయ పరిజ్ఞానం లేదు. ఇతన్ని ఎన్నోసార్లు తన విధానాన్ని మార్చుకోమని చెప్పడం జరిగింది. వాస్తవంగా నిజామాబాద్ జిల్లాలో పార్టీ జిల్లా కమిటీ లేదు. పార్టీని మభ్యపెట్టి వసూళ్లకు పాల్పడుతున్నాడు. మధు ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు గాని పార్టీ కమిటీలు గాని లేవు కేవలం పత్రికా ప్రకటనలకు పరిమితమయ్యాడు. ః:మార్క్సిజం::స్వచ్ఛతను కాపాడుకుంటుంది అది చెడును విసర్జిస్తుంది:: కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి లైను ను భ్రష్టు పట్టించడానికి ఇటువంటి భిన్నమైన, పార్టీకి వ్యతిరేకమైన ప్రకటనలు వస్తూ ఉంటాయి. ఇది మా పార్టీకి కొత్త కాదు. రాజ్యానికి అనుకూలమైన ప్రకటనలను లంపెంగ్ సెక్షన్ కు నాయకత్వం వహిస్తున్న షాపురం గోపి అలియాస్ మధు ఇవ్వడాన్ని మా పార్టీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఇటువంటివారిని ప్రజలు, విప్లవకారులు, సానుభూతిపరులు, ప్రజాస్వామికవాదులు నమ్మరాదని మా పార్టీ సిపిఐ యం -యల్ ప్రతిఘటన పార్టీ విజ్ఞప్తి చేసింది. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నిర్మించిన ప్రతిఘటన ఉద్యమం అనేక ఆటుపోట్లకు గురి అవుతుంది ప్రతిఘటన ఉద్యమాన్ని నిర్మూలించడానికి అనేక కుట్రల జరుగుతున్నాయి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవ ఉద్యమాన్ని నాశనం చేయడానికి అనేక పద్ధతులను వినియోగిస్తున్నాయి, ప్రభుత్వాలు బయట నుండి తీవ్ర నిర్బంధకాండ, నల్ల చట్టాలను ఉపయోగించి తమ ఇనుప పాదాలతో అణిచివేయాలని కుట్ర పన్ని విప్లవ ఉద్యమాన్ని పూర్తిగా లేకుండా చేయాలని ప్రయత్నంలో ఉన్నాయి. పార్టీలో అంతర్గతంగా తమ ఏజెంట్లను చూపించి విచ్ఛిన్నం చేయాలని కుటిల ఎత్తుగడలను ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయి. ప్రధానంగా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నిర్మించిన గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమాన్ని నాశనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున పోలీసు బలగాలను, పారా మిలిటరీ బలగాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి విప్లవ ఉద్యమం నుండి దూరం చేయడానికి అనేక ప్రయత్నాలు చేశాయి. సిపిఐ యం -యల్ పార్టీ నాయకులైన కామ్రేడ్ సామాంత రెడ్డి, కామ్రేడ్ పూలక్క, కామ్రేడ్ మధుసూదన్ రాజ్, కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి, బూటకపు ఎన్కౌంటర్లో హత్య చేయబడ్డారని పేర్కొంది.

## వికారాబాద్ కలెక్టర్ ఆధ్వర్యంలో2026 ఉత్తమ అవార్డు తీసుకున్న , మర్పల్లి,బి కనకరావు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 26 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండల రెవెన్యూ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న బి కనకరావు పాపయ్య కు వికారాబాద్ జిల్లా కలెక్టర్ వికారాబాద్ ఎస్పీ తాండూర్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఉత్తమ అవార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు విధి నిర్వహణలో చక్కగా విధులు నిర్వహిస్తూ నెమ్మదిగా ఓర్పుతో సహనంగా పై అధికారులు చెప్పిన పనులు ఆర్డర్ ప్రకారం నిర్వహిస్తూ ప్రజలతో అన్యోన్యంగా కలిసిమెలిసి అధికారులతో కూడా ఎంతో వినయంగా ఉంటూ విధి నిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వహిస్తున్న మర్పల్లి ఎమ్మార్వో ఆఫీస్ స్టాప్ కు ఉత్తమ అవార్డు రావడం పట్ల అధికారులు మండల నాయకులు పెద్దలు చక్కగా విధులు నిర్వహిస్తున్న వారిపై సంతోషం వ్యక్తపరిచారు,

## భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు :తుమ్మల సురేష్ యాదవ్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 26(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి: 77వ గణతంత్ర దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నీ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ , నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగం అందించిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని పేర్కొన్నారు., భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని తెలిపారు. స్వాతంత్రం కోసం పోరాడిన మహానీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటి గారి జగదీష్, ఉప సర్పంచ్ కొప్పుల ప్రభు,కాంగ్రెస్ పార్టీ సీనియర్. నాయకులు సుభాష్ యాదవ్, ఉప్పరీ నగేష్, శేఖర్ యాదవ్, దివాకర్, రవీందర్ రెడ్డి, ఎం సురేష్ యాదవ్,సర్వేశ్, నర్సింహులు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పాండు నాయక్, గోపాల్ నాయక్, వడ్ల వెంకటేశం, రచాన్న, మహమ్మద్ గౌసొ ద్దీన్, రతన్,కార్యకర్తలు, యువజన విభాగ సభ్యులు,, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత్‌లో ఆదివాసీలు, ముస్లింల హక్కుల ఉల్లంఘన


## ఐక్య రాజ్య సమితి కమిటీ నివేదిక

న్యూఢిల్లీ జనవరి 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఇండియాలో ఇంతకుముందెన్నడూ లేనంతగా మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతున్నదని ఐక్య రాజ్య సమితి జాతి వివక్ష నిర్మూలన కమిటీ (సీఈఆర్‌డీ) ఆరోపించింది. ఛత్తీస్‌గఢ్‌లోని ఆదివాసీలు, అస్సాంలోని బెంగాలీ మాట్లాడే ముస్లింలు, అడవుల్లో నివసించే గిరిజనుల హత్యలు, అరెస్టులు, బలవంతపు తరలింపులు, భూమి హక్కుల నిరాకరణలను ఉదాహరణగా చూపించింది. జాతి వివక్ష ధోరణితో భద్రత, పౌరసత్వం విధానాలను అమలు చేస్తున్నారని, అంతర్జాతీయ చట్టాల ప్రకారం ఇది దారుణమైన ఉల్లంఘన అని తెలిపింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి ఈ నెల 19న లేఖ రాసింది. ప్రభుత్వేతర సాయుధ దళాలను 2026 మార్చి నాటికి నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, దీనివల్ల ఆదివాసీలపై తీవ్రమైన హింస జరుగుతున్నదని తెలిపింది. భద్రతా దళాల కార్యకలాపాల్లో సామాన్యులతోపాటు 500 మంది ఆదివాసీలను హత్య చేశారని పేర్కొన్నది. 2021-2025 మధ్య కాలంలో గ్రామాలు, వ్యవసాయ భూములు, అటవీ ప్రాంతాల్లో గగనతలం నుంచి బాంబులు వేశారని పేర్కొన్నది.

# రాజ్యాంగమే సర్వోన్నతం..

## పార్లమెంటు కాదుకొలీజియంను న్యాయమూర్తులే కాపాడుకోవాలి

## సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ ఉజ్జల్ భూయాన్



పుణే జనవరి 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: న్యాయ వ్యవస్థలోని కొలీజియం వ్యవస్థలో కార్యనిర్వాహక వ్యవస్థ జోక్యం చేసుకోవడాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ శనివారం తీవ్రంగా విమర్శించారు. హైకోర్టు జడ్జిల బదిలీలకు సంబంధించిన నిర్ణయాల స్వతంత్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన పుణేలో జీవీ పండిట్ స్మారకోపన్యాసంలో మాట్లాడుతూ, ఇటీవల మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్ శ్రీధరన్‌ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయడాన్ని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయనను బదిలీ చేసినట్లు విశ్రాంత సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ వెల్లడించిన సంగతి తెలిసిందే. జస్టిస్ భూయాన్ మాట్లాడుతూ, ఈ విషయాన్ని బయటపెట్టడమంటే, రాజ్యాంగపరంగా స్వతంత్ర న్యాయ ప్రక్రియ అయిన ఈ ప్రక్రియలో కార్యనిర్వాహక విభాగం జోక్యం చేసుకున్నట్లు స్పష్టంగా అంగీకరించడమేనని చెప్పారు.

ఇటువంటి బదిలీలకు ప్రాతిపదిక ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వానికి అసౌకర్యంగా ఉండే ఆదేశాలను జారీ చేసినంత మాత్రానికి జడ్జిని ఒక హైకోర్టు నుంచి వేరొక హైకోర్టుకు ఎందుకు బదిలీ చేయాలని ప్రశ్నించారు. ఇటువంటి చర్యలు న్యాయ వ్యవస్థ స్వతంత్రత మూలాలను దెబ్బతీస్తాయని హెచ్చరించారు. "న్యాయ వ్యవస్థ స్వతంత్రతను ఇది ప్రభావితం చేయదా? కొలీజియం వ్యవస్థ సమగ్రతకు హానికరం కాదా? ఈ పరిస్థితి చాలా దురదృష్టకరం, వ్యవస్థకు తీవ్ర ఆందోళనకరం" అని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయమూర్తులు కొలీజియం ప్రక్రియను కాపాడుకోవాలన్నారు. రాజ్యాంగమే సర్వోన్నతంన్యాయ వ్యవస్థ ఎదుర్కొంటున్న అంతర్గత సవాళ్లను ప్రస్తావిస్తూ, అందరు వ్యక్తుల మాదిరిగానే న్యాయమూర్తులకు కూడా వ్యక్తిగత రాజకీయ లేదా సైద్ధాంతిక అభిప్రాయాలు ఉంటాయన్నారు.

న్యాయపరమైన ఫలితాలను ఈ అభిప్రాయాలు నిర్ణయించకూడదని చెప్పారు. ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు జడ్జిని బదిలీ చేసినట్లు కొలీజియం తీర్మానాల్లోనే రాసినపుడు, న్యాయపరమైన ప్రక్రియలో ఇబ్బందికర జోక్యాన్ని బాహాటంగా వెల్లడిస్తున్నదన్నారు. హైకోర్టు న్యాయమూర్తుల బదిలీలు లేదా నియామకాల్లో కేంద్ర ప్రభుత్వానికి ప్రమేయం ఉండకూడదని చెప్పారు. ఇండియాలో రాజ్యాంగమే సర్వోన్నతమైనదని, పార్లమెంటు కాదని తెలిపారు.

మరోవైపు, జస్టిస్ శ్రీధరన్ స్వతంత్ర న్యాయమూర్తిగా పేరు తెచ్చుకున్నారు. 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన కర్నల్ సోఫియా ఖురేషీపై బీజేపీ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలపై జస్టిస్ శ్రీధరన్ స్వీయ విచారణకు చేపట్టారు.

## జామ్.. జామ్ ట్రాఫిక్ జామ్.

## .అప్పుడే కిక్కిరిసిపోతున్నా మేడారం దారులు



వరంగల్ జనవరి 26 ;మేడారం దారులు అప్పుడే కిక్కిరిసిపోతున్నాయి. భక్తులకు ఏ చిన్న అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సర్కార్ పేర్కొన్నదంతా ఉత్తదేనని ట్రాఫిక్ ఆచరణ చూస్తే తెలుస్తుందనే భక్తులు ఉదహరిస్తున్నారు. జాతర ఇంకా ప్రారంభమే కాలేదు. ఆర్టీసీ నడిపే 4వేల బస్సులు, అంతకు పదింతలు ప్రైవేట్ వాహనాలు మేడారం బాట పట్టేందుకు సిద్ధం అవుతున్నాయి. వరంగల్ ములుగు రోడ్ నుంచి ములుగు దాకా, ములుగు నుంచి తాడ్వాయి వయా పస్రా దాకా ఇప్పుడే ట్రాఫిక్ జామ్ అవుతున్నది. మరోవైపు సంక్రాంతి సంబురాలకు టోల్ ఎత్తేసిన రేవంత్ సర్కార్ మేడారం జాతరకు వెళ్లే భక్తులకూ ఎత్తివేయాలనే డిమాండ్ వ్యక్తం అవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా టోల్‌ప్లాజాల విషయం ఏమోకానీ కనీసం ములుగు జిల్లా జవహర్‌నగర్‌ని టోల్‌ప్లాజాలో జాతర వరకు టోల్ ఎత్తివేయాలని భక్తులు కోరుతున్నారు. టోల్‌ప్లాజా వద్ద వాహనాలు నిలిచిపోవటం ట్రాఫిక్ జామ్‌కు కారణం అవుతున్నది.


## మొదటి విజేతగా రెడ్ గ్రామ్ రైడర్స్,రెండవ మిర్చి చితాస్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 26 :** మంచిర్యాల అగ్రి అసోసియేషన్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ 2026 క్రికెట్ ముగింపులో మొదటి బహుమతి విజేతగా రెడ్ గ్రామ్ రైడర్స్,రెండవ బహుమతి మిర్చి చితాస్, మంచిర్యాల అగ్రి అసోసియేషన్ క్రికెట్ టోర్నమెంట్,ముల్కల 2026 లో నిర్వహించిన టోర్నమెంట్ ఫైనల్ లో విజేత గా నిలిచిన రెడ్ గ్రామ్ రైడర్స్ కు ప్రదాన బహుమతి మంచిర్యాల శ్రీవాణి ఫర్టిలైజర్ శ్రీధర్ 11,000 రూపాయలు బహుమతిగా ఇచ్చారు,మరియు రన్నర్ గా నిల్చిన మిర్చి చితాస్ కు వాంకిడి శ్రీనివాస ట్రేడర్స్ 5,100 రూపాయలు బహుమతి గా ఇచ్చారు. ఈ కార్యక్రమం మంచిర్యాల,ఆసిఫాబాద్ జిల్లాలోని అగ్రి అసోసియేషన్ సభ్యులు, డీలర్స్,అగ్రి ఎంప్లాయిస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో తల్లుల గద్దెలమీది నుంచి ప్రాంగణంపై హెలికాప్టర్ చక్కర్లు

## జాతర నిర్వహణలో శాఖల మధ్య సమన్వయలోపం



వరంగల్, జనవరి 26 : మేడారంలో గద్దెల ప్రాంగణంపై హెలికాప్టర్ చక్కర్లు వద్దని దేవాదాయ శాఖ వారించినా వినని దయనీయస్థితి నెలకొన్నది. మేడారం జాతర నిర్వహణలో శాఖల మధ్య సమన్వయలోపానికి హెలీకాప్టర్ రైడ్ మచ్చుతునకగా నిలిచింది. మేడారంలో 2016 నుంచి హెలీకాప్టర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అప్పటి నుంచి మేడారంలోని సమక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణం, చిలుకలగుట్టపైకి వెళ్లకూడదని మేడారం వడ్డెలు (పూజారులు), ఆదివాసీ ప్రతినిధులు ఉన్నతాధికారులకు విన్నవించారు. ఈసారి ఆ ఆనవాయితీ తప్పిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. హనుమకొండ, ములుగు జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర పర్యాటకశాఖ 'తంబీ హెలీసంస్థ'తో చేసుకున్న ఒప్పందంలో భాగంగా గురువారం నుంచి ఈ నెల 31 భక్తుల సేవలో రెండు హెలీకాప్లర్లు అందుబాటులోకి తెచ్చారు. హెలీరైడ్ ద్వారా మేడారం జాతర పరిసరాలను గగన వీక్షణ చేస్తున్నారు. గద్దెల ప్రాంగణం, చిలుకలగుట్ట పై నుంచి హెలీకాప్టర్ చక్కర్లు కొట్టొద్దని ఎంత వారించినా వినడంలేదని ఆదివాసీలు, పూజారులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తల్లుల గద్దెలమీది నుంచి ఆ హెలీకాప్టర్ చక్కర్లు కొట్టొద్దని చెప్పండి' అని దేవాదాయ శాఖ అధికారులు 'సెట్'లో పలుమార్లు చెప్పినా ఫలితం లేకుండా పోతున్నది.

## ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి.. కేటీఆర్ పిలుపు



హైదరాబాద్ జనవరి 26 కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోను సీఎం రేవంత్ రెడ్డి తుంగలో తొక్కుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అనేక అబద్ధాలు, అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను పక్కన పెట్టారు, పరిపాలన వదిలేశారని మండిపడ్డారు. చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేత, మాజీ ఎంపీపీ విజయ్ భాస్కర్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఇవాళ బీఆర్ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ గులాబీ కండువా కప్పి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇలా హామీలిచ్చి అందర్నీ మోసం చేస్తుందని ఆనాడే చెప్పామని.. అన్నట్లుగానే రెండేళ్లలో రేవంత్ రెడ్డి ఏ ఒక్క వర్గాన్ని వదిలిపెట్టకుండా అందర్నీ మోసం చేశాడని తెలిపారు. వృద్ధుల నుంచి మొదలు ఆడబిడ్డల వరకు, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు.. ఇలా అందర్నీ రేవంత్ రెడ్డి మోసం చేస్తూనే ఉన్నాడని అన్నారు. కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్న అన్ని వర్గాలు ఈరోజు కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు.సనసభ స్పీకర్ ధృతరాష్ట్రుని లెక్క మారాడని.. కళ్ళకు గంతలు కట్టుకొని నిజాలు చూడలేకపోతున్నాడని కేటీఆర్ ఎద్దేవా చేశారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ పార్టీలో ,చేరి కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉంటే స్పీకర్ మాత్రం గుర్తించడం లేదని విమర్శించారు. యాదయ్య ఇంకా భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నాడని చెబుతున్నాడని పేర్కొన్నారు. కాలె యాదయ్య గెలిపించిన పార్టీని వదిలిపెట్టి పదవుల కోసం, పైసల కోసం కాంగ్రెస్ పార్టీలోకి పోయాడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని యాదయ్య చెబుతున్నారు.. కానీ స్పీకరే ఒప్పుకోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే తమ పార్టీలో చేరిన కాలె యాదయ్యపై చర్యలు తీసుకొని.. ఎన్నికలకు పోవాలని డిమాండ్ చేశారు.

# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ జనవరి 26 ;హైదరాబాద్‌లోని తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ , బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. ఎన్. గౌతం రావు , వేముల అశోక్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. కాసం వెంకటేశ్వర్లు , డా. బూర నర్సయ్య గౌడ్ , బండ కార్తీక రెడ్డి , సీనియర్ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి , చింతల రామచంద్ర రెడ్డి , బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ , బీజేపీ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి అధ్యక్షతన రూపొందించిన భారత రాజ్యాంగాన్ని ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మనమందరం తప్పకుండా స్మరించుకోవాలి. ఈ రాజ్యాంగం మనకు హక్కులు మాత్రమే కాదు, బాధ్యతలను కూడా ఇచ్చింది. ప్రభుత్వాలు ఎలా నడవాలి, ప్రజాస్వామ్యం ఎలా కొనసాగాలి అనే దిశ, దశ ఈ రాజ్యాంగమే నిర్దేశించింది. కానీ దురదృష్టవశాత్తూ, మన రాజ్యాంగాన్ని మార్చేందుకు, అవహేళన చేసేందుకు గతంలో అనేక ప్రయత్నాలు జరిగాయి. 1947లో స్వాతంత్రం వచ్చినప్పటికీ, 1951 వరకు దేశంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వం లేదు. ఆ సమయంలో ప్రధానమంత్రిగా ఉన్న జవహర్ లాల్ నెహ్రూ గారు అవసరమైతే రాజ్యాంగాన్ని కూడా పక్కన పెట్టాలి అన్నట్టుగా వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి అయిన తరువాత మొట్టమొదటిసారిగా రాజ్యాంగాన్ని అవహేళన చేసిన వ్యక్తి ఆయనే. అంతేకాదు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని కూడా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అదే బాటలో ఇందిరాగాంధీ గారు కూడా రాజ్యాంగాన్ని కాలరాయడానికి ప్రయత్నించారు. ఎమర్జెన్సీ విధించి దేశవ్యాప్తంగా ఎంతోమంది రాజకీయ నాయకులను జైళ్లలో పెట్టించారు. ఎదురు మాట్లాడితే జైలుకు పంపే సంస్కృతిని దేశంలోకి తీసుకొచ్చారు. ఇందిరాగాంధీ తనయుడు రాజీవ్ గాంధీ గారు ప్రధానమంత్రి అయిన తరువాత కూడా రాజ్యాంగాన్ని గౌరవించలేదు. షాబానో కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత, యూనిఫాం సివిల్ కోడ్ అవసరాన్ని న్యాయస్థానం గుర్తు చేసింది. అయినప్పటికీ, కొంతమందిని బుజ్జగించే రాజకీయాల కోసం ముస్లిం ఉమెన్ ప్రొటెక్షన్ చట్టాన్ని తీసుకువచ్చి, సుప్రీంకోర్టు తీర్పు ప్రభావాన్ని నిర్వీర్యం చేసి న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీశారని విమర్శించారు.

# ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

## జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**జనవరి 26, 2026-నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి::-** సోమవారం, పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జాతీయ జెండాను





ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, పోలీసు పరేడ్ వాహనంపై పరేడ్ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వివిధ శాఖలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరాలను వెల్లడించారు.ఆ తర్వాత కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా సాంస్క ృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలీసుల ఉత్తమ సేవలకు గాను పలువురికి మెడల్స్ అందించారు. ఉత్తమ పనితీరుకు ప్రశంసా పత్రాలు కొలమానమని తెలిపారు. రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలని అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్ళను తిలకించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిళ, అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, భైంసా ఎఎస్పీ రాజేష్ మీనా, అదనపు ఎస్పీలు సాయికిరణ్, ఉపేంద్రా రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## పట్లూర్ గణతంత్ర దినోత్సవ వేడుకలో త్రివర్ణ పతాకం ఎగరవేసినగ్రామ సర్పంచ్ పరుశురాంజెండా ఆవిష్కరణలో పాల్గొన్న మర్పల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 26(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామ పంచాయతీలో 77వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణకు గ్రామ పెద్దలు యువకులు మహిళా సోదరులు స్థానిక సంస్థల సిబ్బంది ప్రతి ఒక్కరూ పాల్గొని జెండా ఆవిష్కరణ విజయవంతం చేశారని పట్లూర్,గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు 77 వ గణతంత్ర దినోత్సవం పండగ చిన్నలు విద్యార్థులు యువకులు



పెద్దలు ఈనాటికీ ఎంతో గౌరవంగా సంతోషంగా ప్రతి ఒక్కరూ చేతి లేపి సెల్యూట్ చేసి గౌరవ వందనం తెలుపుతూ ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ 26 జనవరి గణతంత్ర దినోత్సవము పండగ ని పట్లూర్ గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్,స్థానిక సంస్థల సిబ్బంది గ్రామ పెద్దలు మాజీ ఎంపిటిసి ,మహేష్ సురేష్, రాజు, రాకేష్, గడ్డం నరసింహులు,నాయకులు ఉప సర్పంచ్ అఖిల్, వార్డు మెంబర్లు నందు ప్రకాష్, గోవర్ధన్ , ఏఎంసీ శైకత్ అంశడు మ కుల రాములు, మహమ్మద్, ప్రశాంత్ సంఘన్న , కృష్ణవేణి నీలమ్మ , బాలరాజ్, మహావీర్,పటేల్,మహిళా సంఘాల అక్క చెల్లెలు ,యువకులు, విద్యార్థులు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని పట్లూర్ గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు

## భార్య చికిత్స కోసం రిక్షా తొక్కుతూ 300 కి.మీ ప్రయాణం ఒడిశాకు చెందిన 75 ఏండ్ల వృద్ధుడి సాహసం



సంబల్‌పూర్ జనవరి 26 : సంకల్ప బలం ఉండాలే కాని.. ఎన్ని కష్టాలు, ఇబ్బందులు ఎదురైనా ఆ పనిని విజయవంతంగా పూర్తి చేయవచ్చునని నిరూపించాడో 75 ఏండ్ల వృద్ధుడు. ఒడిశా రాష్ట్రం సంబల్‌పూర్‌లోని మోడిపడలో నివసించే బాబు లోహర్ పక్షవాతంతో బాధపడుతున్న భార్యను స్థానిక డాక్టర్ల సలహా మేరకు కటక్‌లోని ఎస్‌సీబీ మెడికల్ కాలేజీ, హాస్పిటల్‌లో చికిత్స అందించేందుకు నిర్ణయించుకున్నాడు. అయితే ఆమెను అంత దూరం అంబులెన్స్‌లో తీసుకుపోయే ఆర్థిక శక్తి లేకపోవడంతో తన రినే అంబులెన్స్‌గా మార్చాడు. దానిలో ఆమెను ఎక్కించుకుని 300 కి.మీ దూరంలోని కటక్‌కు బయలుదేరాడు. భార్య జ్యోతిని దవాఖానలో చేర్చి రెండు నెలలు చికిత్స అందించి సంబల్‌పూర్‌కు బయలుదేరారు. అయితే దారిలో ఈ నెల 19న చౌద్వార్ వద్ద వారి రిను ఒక వాహనం ఢీకొనడంతో ఇద్దరూ గాయపడ్డారు. భార్యకు తీవ్రంగా గాయాలయ్యాయి. దీంతో అక్కడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించుకున్నారు.



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా.పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు, ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, క్యాంపు, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు.

## రక్తదానం మహాదానం ప్రాణదానంతో సమానం రక్తదానమునకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలి



విశాఖపట్నం జనవరి 26 రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానమునకు ముందుకు రావాలని విశాఖ ద్వారక నగర్ లోని ఎంఎస్ఎంఈ ఫోకస్డ్ ఎన్‌బీఎఫ్‌సీ cసారథి ఫైనాన్స్c ఆధ్వర్యంలో రక్తదానముకు పిలుపునిచ్చారు. సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలపై దృష్టి సారించే నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ cసారథి ఫైనాన్స్c ఆధ్వర్యంలో విశాఖపట్నంలో సామాజిక బాధ్యతతో కూడిన రక్తదాన శిబిరం నిర్వహించబడింది. సంస్థ చేపట్టిన దేశవ్యాప్త సామాజిక కార్యక్రమాలలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరానికి రక్తదానం చేసేందుకు చాలా మంది దాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఒకరి రక్తదానం ద్వారా 6 గురి వ్యక్తులను ప్రాణాపాయం నుండి




కాపాడవచ్చున్నారు. రక్తం నుండి ప్లాస్మా, ప్లేట్ లెట్లు, ఎర్ర,తెల్ల రక్త కణాలు వంటి కంపోనెంట్లు అందించవచ్చున్నారు.దాదాపు 10 లీటర్ల రక్తాన్ని సేకరించి, స్థానిక ఆసుపత్రుల అవసరాల కోసం మరియు రక్త నిల్వల కొరతను తీర్చడానికి అందజేశారు. స్థానిక ఆరోగ్య వ్యవస్థలకు మద్దతుగా సారథి ఫైనాన్స్ దేశవ్యాప్తంగా ఆరు వేర్వేరు నగరాల్లో ఇటువంటి డ్రైవ్‌లను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు, కస్టమర్లు, భాగస్వాములు మరియు స్థానిక నివాసితులు ఉత్సాహంగా పాల్గొన్నారు.సారథి ఫైనాన్స్ ప్రధానంగా ఎంఎస్ఎంఈల జీవనోపాధిని, ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నప్పటికీ, ఈ చొరవ ద్వారా ఆర్థిక సేవలకు అతీతంగా సమాజ శ్రేయస్సు పట్ల తమకున్న అంకితభావాన్ని చాటుకుంది. స్థానిక ప్రజల నుండి లభించిన స్పందన పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. తక్షణ మరియు ప్రత్యక్ష ప్రభావం చూపే ఇటువంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రజలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఈ శిబిరం నిరూపించింది.తమ ఎంఎస్ఎంఈ నెట్‌వర్క్‌తో పాటు, ఇటువంటి సామాజిక బాధ్యతాయుతమైన పనుల ద్వారా పటిష్టమైన స్థానిక సమాజాల నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని సారథి ఫైనాన్స్ లక్ష్యంగా పెట్టుకుంది.

## ప్రభుత్వానికి - ప్రజలకు వారధిగా వార్త పత్రికలు

### జగిత్యాల డిఎస్పి డి. రఘుచందర్ పృథ్వి దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన డిఎస్పీ



**జగిత్యాల ప్రతినిధి, జనవరి 26 (ప్రజాబలం ప్రతినిధి)** ప్రజాస్వామ్యంలో వార్త పత్రికలు ప్రజలకు - ప్రభుత్వానికి వారధిగా నిలుస్తాయని జగిత్యాల డి.ఎస్.పి రఘు చందర్ అన్నారు. శనివారం నాడు డిఎస్పీ కార్యాలయంలో పృథ్వి దినపత్రిక రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్, న్యూస్ కోఆర్డినేటింగ్ ఇంచార్జి ఆముద లింగారెడ్డి మరియు జర్నలిస్ట్ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈసందర్భంగా డిఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర కీలకమైందని, ప్రభుత్వ అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ముఖ్య భూమికను పోషిస్తాయని అన్నారు. సమస్య ఏదైనా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు పత్రికలతో పాటు జర్నలిస్టులు పని చేస్తారని అన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణ మూఢనమ్మకాలపై చైతన్యం కలిగించే వార్త కథనాలను అందించాలని ఈ సందర్భంగా డిఎస్పీ రఘు చందర్ జర్నలిస్టులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ ఇమ్రాన్, మేన్నెని రవీందర్ రావు, జగిత్యాల ప్రెస్ కుల అధ్యక్షుడు ఏన్నం కిషన్ రెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ మెంబర్ ఎన్ జయపాల్, ఫెడరేషన్ జిల్లా కోశాధికారి మేన్నెని శ్రీనివాసరావు,పృథ్వి దినపత్రిక రూరల్ రిపోర్టర్ సిరిపురం శ్రీనివాస్, మేడిపల్లి, భీమారం మండలాల రిపోర్టర్ పుల్లూరి దేవయ్య, జర్నలిస్టులు కడలి మోహన్ రావు,అనంతుల కాంతరావు,రేణికుంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సదరన్ ట్రావెల్స్ వార్షిక ఫ్లాగ్షిప్ సేల్ హాలిడే మార్ట్"ప్రారంభం

హైదరాబాద్ భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన ట్రావెల్ బ్రాండ్లలో ఒకటైన సదరన్ ట్రావెల్స్ తమ వార్షిక ఫ్లాగ్షిప్ సేల్ "హాలిడే మార్ట్"ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక ట్రావెల్ ఫెస్టివల్లో దేశీయ మరియు అంతర్జాతీయ టూర్ ప్యాకేజీలపై అద్భుతమైన డిస్కౌంట్లు, ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయి.జనవరి 24, 2026 నుంచి ప్రారంభం కానున్న ఈ హాలిడే మార్ట్ ద్వారా, భారతదేశం నలుమూలల నుంచి ప్రయాణికులు తమ కలల విహారయాత్రలను అత్యంత ఆకర్షణీయమైన ధరల్లో బుక్ చేసుకునే అవకాశం పొందనున్నారు. భారతదేశంలోని సుందరమైన పర్యాటక ప్రాంతాల నుంచి విదేశాల్లోని ప్రముఖ గమ్యస్థానాల వరకు, ప్రతి ప్రయాణికుడికి ఆకర్షణీయమైన ధరలతో హాలిడే మార్ట్ అందిస్తుంది.ఈ సందర్భంగా సదరన్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ మోహన్ అలపాటి ఒ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట ప్రవీణ్ కుమార్ అలపాటి మాట్లాడుతూ,"నాణ్యమైన ప్రయాణ అనుభవాలను ప్రతి భారతీయ కుటుంబానికి మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో హాలిడే మార్ట్ను రూపొందించాము. రూ.58,000/- వరకు డిస్కౌంట్లు, సౌకర్యవంతమైన చెల్లింపు విధానాలు, నాణ్యమైన ప్రమాణాలతో రూపొందించిన టూర్స్ ను ప్రణాళికలతో మా కస్టమర్లు పూర్తి నమ్మకంతో తమ కలల సెలవులను ప్లాన్ చేసుకోవచ్చు. దేశీయ, అంతర్జాతీయ మరియు ఆధ్యాత్మిక టూర్లలో హాలిడే మార్ట్కు విశేష స్పందన లభిస్తుందని ఆశిస్తున్నాము" అని తెలిపారు.



రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 26 జనవరి 202677 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు తలపెట్టిన పతాకావిష్కరణ.



మణికొండ శ్రీధర్ క్లినిక్ ఆధ్వర్యములో 77 వ గణతంత్ర దినోత్సవం

# 77వ గణతంత్ర దినోత్సవం

# మియాపూర్ డివిజన్‌లో జెండా వందనం



**మియాపూర్ (ప్రజాబలం పేపర్ రిపోర్టర్ నరేష్ )26** జనవరి మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు మన్నేపల్లి సాంబశివరావు నిర్వహించిన జెండా వందన కార్యక్రమానికి ప్రాజజ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా, జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, 1950 జనవరి 26న అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని అందించిందని పేర్కొన్నారు. ఃఃభిన్నత్వంలో ఏకత్వంఃః మన భారతదేశ గొప్పతనమని, మన సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక కట్టడాలు ప్రపంచానికే ఆదర్శమని తెలిపారు.ఈ స్వేచ్ఛా వాయువుల వెనుక ఎంతో మంది మహనీయుల త్యాగఫలం ఉందని, వారి ఆశయాలను కాపాడటం మన బాధ్యతని నొక్కిచెప్పారు. కుల, మతాలకు అతీతంగా, భారతీయత అనే నినాదంతో ముందుకు సాగుదాంని పిలుపునిచ్చారు.జై హింద్! భారత్ మాతా కీ జై!కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కావూరి ప్రసాద్, సత్య రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, మన్నే విజయ్, ప్రభాకర్ గౌడ్, కృష్ణ గౌడ్, రవి గౌడ్, శ్రీకాంత్, రాంబాబు, అశోక్ గౌడ్, నిషాంత్, దినేష్, రాజేష్, బాబు, రమేష్, సంతోష్, పొట్లూరి రామకృష్ణ, పట్టాభిరామ్, సాయికృష్ణ, మన్నేపల్లి శివ, వెంకట్, సాంబయ్య, రామ రాజు, సతీష్, ప్రసాదు, సింహాచలం, శంకర్ గౌడ్, కామినేని వాసు, నారాయణ, మలినేని సాయి కుమార్, గురువులు, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డుబియ్యం అమ్మకం సవాలే

నల్గొండ, హైదరాబాద్, జనవరి26 తెలంగాణ ప్రభుత్వానికి దొడ్డు బియ్యాన్ని వేలం వేయడం సవాల్‌గా మారింది. గోదాములు, రేషన్ షాపుల వద్ద నిల్వ ఉన్న దొడ్డు బియ్యం విక్రయానికి సివిల్ సప్లయ్ శాఖ టెం డర్ పిలిచినా.. ఒక్క కంపెనీ కూడా ముందుకు రావడం లేదు. వేలం వేయడం ఆలస్యమైన కొద్దీ నష్టం కూడా పెరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో దొడ్డు బియ్యం విక్రయానికి మరోసారి టెండర్‌ను ఆహ్వానించి.. త్వరగా విక్రయించాలని సంబంధిత శాఖ అధికారులు ఆలోచన చేస్తున్నారు. తెలంగాణ పర్యాటకంరెండోసారి ఆహ్వానించే టెండర్‌లో.. కిలో బియ్యం ధరను కొంత తగ్గించాలనే ఆలోచనలో ఉన్నట్లుగా సమాచారం. సర్కార్ నుంచి అనుమతి రాగా నే.. టెండర్ ఆహ్వానించాలనే యోచనలో ఉన్నట్లుగా అధికారులు చెబుతున్నారు. గతేడాది ఏప్రిల్‌లో ఉగాది నుంచి రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డులున్న వినియోగదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. అప్పటివరకు రాష్ట్రంలో 1.40 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం మిగిలింది.ఈ బియ్యం విలువ సుమారుగా రూ. 500 కోట్ల వరకు ఉంటుందని సివిల్ సప్లయ్ శాఖ అంచనా వేసింది. మిగిలిపోయిన ఈ దొడ్డు బియ్యం టెండర్ ద్వారా విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే గత నెలలోనే పేరుకుపోయిన దొడ్డు బియ్యానికి సివిల్ సప్లయ్ శాఖ టెండర్‌ను ఆహ్వానించినా.. ఒక్క టెండర్ కూడా రాలేదు. దీంతో దొడ్డుబియ్యం కొనుగోలు కోసం టెండర్లు వస్తే గత మంగళవారమే తెరవాలి. కానీ ఒక్క టెండర్ కూడా రాకపోవడంతో.. మరోసారి టెండర్లను ఆహ్వానానికి కసరత్తు చేస్తున్నారు.అయితే దొడ్డు బియ్యం కొనుగోలుకు మొదటిసారి బిడ్డర్లు ముందుకు రాకపోవడానికి ప్రధాణ కారణం మొత్తం నిల్వగా ఉన్న 1.40 లక్షల టన్నులను ఒకే లాట్ కింద పెట్టడమే ఇబ్బందికరంగా మారిందనే విమర్శలు ఉన్నాయి. ఈ టెండర్‌క్ పెద్ద బిడ్డర్లు రాకపోవడం, చిన్నబిడ్డర్లు పాల్గొనే అవకాశం లేక పోవడం ప్రధాన కారణమని చెబుతున్నారు. కనీసం చిన్న లాట్లుగా ఏర్పాటుచేసి టెండర్ ఆహ్వానిస్తే ఎక్కువ సంఖ్యలో బిడ్డర్లు పాల్గొనే అవకాశం ఉండేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అంతేకాకుండా వేలం వేయా లనుకున్న బియ్యం ధరను కిలో రూ.24గా సివిల్ సప్లయ్ శాఖ ముందే నిర్ణయించడం కూడా బిడ్డర్లు ముందుకు రాకపోవడానికి ప్రధాణకారణమని చర్చ ఉంది. వేలం వేయాలనుకుంటున్న దొడ్డురకం బియ్యం అప్పటికే పాతపడటం, సగానికిపైగా పురుగులు పట్టి నాణ్యత లోపించి ఉండటంతో ఆ ధర మరీ ఎక్కువ అని బిడ్డర్లు అభిప్రాయపడినట్టు తెలిసింది. ఇది సివిల్ సప్లయ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం, ముందుచూపులేని వి ధానంతోనే సర్కార్‌కు ఆర్థికంగా తీవ్రనష్టం చేసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండోసారి ఆహ్వానించే టెండర్లలో మార్పు లు చేయనున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఏప్రిల్ నుంచి రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి చేస్తుందని తెలిసినా.. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి దొడ్డుబియ్యాన్ని సరఫరా చేశారు. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన తేదీ మేరకు ఏప్రిల్ నెలలోనే ఉగాది పండుగ రోజునే సన్న బియ్యం పంపిణీ ప్రారంభించడంతో.. గోదాముల్లో 1.4 లక్షల టన్నుల బియ్యం, రేషన్‌షాపు డీలర్ల వద్ద 40 వేల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలుగా పేరుకుపోయినాయి.రేషన్‌షాపుల్లోని బియ్యం పందికొక్కులు బుక్కి, ముక్కిపోయి పాడైపోతు న్నాయని, వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని డీలర్లు అధికారులు ఇప్పటికే అనేకసార్లు ఫిర్యాదులు చేశారు.

# మణికొండ పద్మశాలి సంఘ సమావేశం






**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 26 జనవరి 2026.** మణికొండ పద్మశాలి సంఘము ఆధ్వర్యములో రథసప్తమి సందర్భముగా భావనఋషి, భద్రావతిల కళ్యాణోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు పంచవటి కాలనీ కమ్యూనిటీ హాలు నందు జరిగినవి. ఇట్టి శుభకర సమయములో ముఖ్య అతిధిగా ఐ.ఏ.ఎస్ పదవి విరమణ పొందిన డాక్టర్ చిరంజీవి, అసంఖ్యాక పద్మశాలి కుల బాంధవులు సపరివార సమేతముగా హాజరైనారు. కార్యక్రమానికి పిల్లలమర్రి రాములు అధ్యక్షత వహించగా సంఘం అధ్యక్షుడు నాగుల రవికుమార్, ఉపాధ్యక్షుడు పగిడిమర్రి సత్యమూర్తి, ప్రధాన కార్యదర్శి చెరిపేల్లి యాదగిరి, కోశాధికారి పుప్పాల బాలరత్నం, కార్యనిర్వహక కార్యదర్శులు బంగారు బాబు, కటకం రాజా, సిరిమెళ్ళ రాజశేఖర్ మరియు రాపోలు గ్యానేశ్వర్, సలహాదారుడు కంచే శ్రీనివాసులు, కమిటీ సభ్యులు వైట్ల సత్యనారాయణ, తెరల రవీందర్, రచ్చా జగదీశ్, బోడా ప్రసాద రావు, వేముల సురేందర్, వనం ఆంజనేయులు, మూశం యాదగిరి, స్థానిక బి.ఆర్.ఎస్ నాయకుడు అందె లక్ష్మణ్ రావు తదితరులు హాజరైనారు.

# సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యములో వృక్షారోపణ.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 26 జనవరి 2026.** భారతదేశ 77 వ గణతంత్ర దినోత్సవం శుభ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర కాలనీ నుంచి వై.ఎస్.ఆర్ కాలనీ లింక్ రోడ్ వెంపర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర పట్టణాభివృద్ధి పట్ల ది సిటిజన్స్ కౌన్సిల్ నిబద్ధతకు నిదర్శనంగా వృక్షారోపణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఇట్టి కార్యక్రమం ది సిటిజన్స్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు సీతారాం ధూలిపాల మార్గదర్శకత్వంలో జరుపగా, వారు మాట్లాడుతూ ఇట్టి జనరంజక కార్యక్రమము అధ్యక్షులు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి రూపకల్పన, సమన్వయంతో నిర్వహించ బడిందనీ, వృరోపణ కేవలం ఆచారాత్మక కార్యక్రమం మాత్రమే కాకుండా భవిష్యత్ తరాల పట్ల మన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో పర్యావరణ హితము, ప్రజా కేంద్రిత కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని కూడా తెలియ జేసినారు. ఈ సందర్భంగా సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ మొహమ్మద్, కోశాధ్యక్షురాలు సుమనలిని, మాజీ కౌన్సిలర్లు పద్మారావు, నవీన్ కుమార్ లతో పాటు వై.ఎస్.ఆర్ కాలనీ అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి దేవరాజు, నివాసితులు సుబ్బారావు, విక్రమ్, ఇమ్రాన్, వెంకటేశ్వర కాలనీ నివాసితులు శివ, జగదీశ్, శ్రీను, గోల్కొండ హిల్స్ అధ్యక్షులు ఖుర్షీద్, గోల్డెన్ వ్యూ అధ్యక్షులు ఫైజ్, గోల్డెన్ వ్యూ ప్రధాన కార్యదర్శి అతీఫ్ లతో పాటు నెక్నాంపూర్ వార్డు నెం.128 కు చెందిన స్థానిక నివాసితులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘన విజయం కావించారు.



# ఘనంగా 77 గణతంత్ర దినోత్సవ అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ వేడుకలు.



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 26 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలోని 77 గణతంత్ర దినోత్సవ వేడుకల ను లక్షెట్టిపేట అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి స్థానిక నాయకులు ఊట్కూర్ చౌరస్తాలోని జెండా కార్యక్రమం నిర్వహించి అనంతరం తోటి మిత్రుడు ప్రమోషన్ పై ఇక్కడ నుండి వెళ్లిన సందర్భంగా వారికి సన్మానం చేయడం జరిగింది. అనంతరం తోటి మిత్రుడు ఇటీవల జరిగిన ఎలక్షన్ లో వార్డ్ మెంబర్ గా గెలిచిన సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ అధ్యక్షుడు నంది తిరుపతి,ప్రధాన కార్యదర్శి సుద్ధపల్లి వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా సీనియర్ అగ్రి ఎంప్లాయిస్ కూడలి భూమేష్, నెల్కి శంకర్,కల్లాల రమేష్,అత్తె సుధాకర్,పెండం తిరుపతి, గొర్ల సుధాకర్,చెరుకు వేణుగోపాల్, చుంచు సతీష్,వెంకటేష్,సురేష్, శ్రీనివాస్,కొల సతీష్,పెట్టం కుమార్,గడిగొప్పుల రాజు,బుద్దె శ్రీనివాస్,పవన్,శ్రీనీత్,రేగుంట రమేష్,తిరుపతి,వరుణ్,అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటరెడ్డి నగర్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు కరిపె శంకర్ వంజరి



రామంతపూర్ : వెంకటరెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వాసవి నగర్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరిపె శంకర్ వంజరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ, దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గత రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో అలుపెరుగని సైనికుడిగా శంకర్ వంజరి అందిస్తున్న సేవలు మరువలేనిదని స్థానిక నాయకులు కొనియాడారు. పార్టీ కష్టకాలంలో ఉన్నా నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ, నిబద్ధత కలిగిన నాయకుడిగా రామంతపూర్ పరిసర ప్రాంతాల్లో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, యువతను ప్రోత్సహిస్తూ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ రాజ్ , వెంకటేష్, సిద్దన్న, కరిపె అనిల్ కుమార్ వంజరి, వెంకటేష్ గౌడ్, వీరన్నా శివరామక్రిష్ణ, స్వామి గౌడ్, సత్య గౌడ్, క్రాంతి, జనర్దన్, కరిపె పవన్ కుమార్, శ్రీనివాస్ గుప్తా, సంతోష్, రఘునందన్ (శ్రీను) వంజరి, ప్రభాకర్, శర్మ , శ్రీహరి గుప్త, జావీద్ మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను లక్షెట్టిపేట అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 26 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలోని 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల ను లక్షెట్టిపేట అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి స్థానిక ఊట్కూర్ చౌరస్తాలోని జెండా కార్యక్రమం నిర్వహించి అనంతరం తోటి మిత్రుడు ప్రమోషన్ పై ఇక్కడ నుండి వెళ్లి పోతున్నా సురేష్ ను సందర్భంగా వారిని అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం తోటి మిత్రుడు ఇటీవల జరిగిన ఎలక్షన్ లో వార్డ్ మెంబర్ గా గెలిచిన కోన రవి ని కూడా సన్మానం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ అధ్యక్షుడు నంది తిరుపతి,ప్రధాన కార్యదర్శి సుద్ధపల్లి వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా సీనియర్ అగ్రి ఎంప్లాయిస్ కూడేలి భీమేష్,నెల్కి శంకర్,కల్లాల రమేష్,అత్తె సుధాకర్,పెండం తిరుపతి,గొర్ల సుధాకర్,చెరుకు వేణుగోపాల్, చుంచు సతీష్,వెంకటేష్,సురేష్, శ్రీనివాస్,కొల సతీష్,పెట్టం కుమార్, గడిగొప్పుల రాజు,బుద్దె శ్రీనివాస్,పవన్,శ్రీనీత్,రేగుంట రమేష్,తిరుపతి,వరుణ్,అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మేడారం సమ్మ క్కసారలమ్మ జాతర నేపథ్యంలో వేములవాడలో భక్తుల రద్దీ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వరాలయంలో, బద్ది పోచమ్మ ఆలయంలో సమ్మ క్కసారలమ్మ జాతర ఈనెల 28వ తేదీ నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో వేములవాడ రాజన్న ఆలయంలో సోమవారం రోజున భక్తుల రద్దీ పెరిగింది. మేడారం జాతరకు వెళ్లే ముందు వేములవాడ రాజన్నను, అమ్మవార్లను దర్శించుకోవడం అనేది కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న ఆనవాయితీగా ఉంది. ఈ క్రమంలో రాజన్న ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రాజన్న ఆలయంలో రాగి చెట్టు ముందు స్వామివారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. అలాగే ప్రచార రథం ద్వారా సమాచారం అందించడంతోపాటు, శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం, శ్రీ బద్ది పోచమ్మ ఆలయం సహా అనుబంధా ఆలయాలలో కూడా భక్తుల రద్దీకి తగిన ఏర్పాట్లు చేశారు. సెలవు రోజులు కావడంతో సోమవారం రోజు ఉదయం నుండి సాయంత్రం 6:30 వరకు స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య సుమారు 86,769 కాగా, భక్తులు 8,345 కోడె మొక్కులు సమర్పించినారు. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలకుండా క్యూలైన్లు, త్రాగునీటి సదుపాయం, చలువ పందిళ్లు, టెంట్లు ఏర్పాటు చేయడంతో పాటు రాజన్న ఆలయ ఉద్యోగులకు ప్రత్యేకంగా డ్యూటీలు కేటాయించినట్లు రాజన్న ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసే దర్శనాలు సజావుగా నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిసనగా కంటోన్మెంట్ అభివృద్ధికి బాటలు వేయాలని కోరుతూ వెంటనే జీహెచ్ఎంసీ లో విలీనం చేయాలని సత్యం శ్రీరంగం



**కూకట్పల్లి (ప్రజాబలం) జనవరి 26:** కంటోన్మెంట్ బోర్డును హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (జి. హెచ్. ఎం. సి. )లో విలీనం చేయాలనీ రిలే నిరహార దీ చేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ కి సంఘీభావం తెలిపిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం గత 6 సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం లో విలీనం చేస్తామని మభ్యపెడుతూ నామినేటెడ్ వ్యవస్థను కొనసాగిస్తుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎమ్మెల్యే నిధులను తీసుకు వచ్చి అభివృద్ధి చెయ్యాలన్నా కంటోన్మెంట్ బోర్డు నుంచి ఎన్ ఓ సి ల అవసరం దృష్ట్యా అభివృద్ధి జరగడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సర్వీస్ ఛార్జీలు 1200 కోట్లను కూడా విడుదల చేయకుండా కంటోన్మెంట్ అభివృద్ధికి బిజేపీ మోకాలడ్డుతుంది అన్నారు. కంటోన్మెంట్ బోర్డు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండడంతో కంటోన్మెంట్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేక పోతుందన్నారు. 2020 లో జరగాల్సిన కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలను కేంద్రం లోని బిజేపీ ప్రభుత్వం గత 6 సంవత్సరాలుగా బిజెపి పార్టీ వ్యక్తులను సంవత్సరానికి ఒకరి చొప్పున నామానేట్ చేసి నామినేటెడ్ వ్యవస్థతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ కాలం వెళ్ళదీస్తుంది అన్నారు. స్థానిక యంపీ ఈటెల రాజేందర్ ఎన్నికల ప్రచారంలో తనను గెలిపిస్తే విలీనం సాధిస్తానని ప్రగల్భాలు పలికి ఇప్పుడు పత్తా లేకుండా పోయారు, విలీనం చేపిస్తారా లేక రాజీనామా చేస్తారా మీరే తేల్చుకోవాలన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మహంకాళి నగర్‌లో ఘనంగా నిర్వహణ



**శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి నరేష్ )జనవరి 26** భారత దేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిరుడి రాజు ఆధ్వర్యంలో మహంకాళి నగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ , కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రం సాధించిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మహంకాళి నగర్ అభివృద్ధికి ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువత మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని జెండా పండుగను విజయవంతం చేశారు. జాతీయ గీతాలాపన, దేశభక్తి నినాదాలతో మహంకాళి నగర్ ప్రాంతం మార్మోగింది. కార్యక్రమం మొత్తం దేశభక్తి వాతావరణంలో ఉత్సాహంగా సాగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో దేశభక్తి భావాలను మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు.



## వేములవాడ 11వ వార్డులో జేపీ రావు అధ్యక్షతన ఇండిపెండెన్స్ యూత్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు.

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని 11వ వార్డులో ఇండిపెండెన్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జువ్వాడి ప్రశాంత్ రావు అధ్యక్షతన గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హనుమాన్లు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేపీ రావు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన అమరవీరుల అడుగుజాడలలో నేటి యువత నడవాలని, దేశ సంరక్షణ కోసం యువత నడుం బిగించాలని, దేశ రక్షణ కోసం యువత సైన్యంలో చేరి భారత మాతకు సేవ చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండిపెండెన్స్ యూత్ సభ్యులు, 11వ వార్డు విద్యానగర్ కాలనీవాసులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మర్పల్లి గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించిన బిజెపి మండల అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 26 ( ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి 77 గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన బిజెపి మండల అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మర్పల్లి మండల అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి ,జిల్లా మాజీ కార్యదర్శి బలరాం గౌడ్, బిజెపి మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ రమేష్ ,మధు ,ప్రకాష్ రెడ్డి ,రాజేందర్ రెడ్డి ,వార్డు మెంబర్లు నాగయ్య ,అదేవిధంగా పార్టీ కార్యకర్తలు పెద్దలు సీనియర్ నాయకులు కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు






**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** సోమవారంనాడు భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 26 జనవరి 2026 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యజన సంగం కమ్యూనిటీ హాల్ నౌబత్ పహాడ్ (బిర్లా మందిర్) సమీపంలోని జాతీయ జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు కొర్రీ రాధా కృష్ణ ఉపాధ్యక్షుడు జక్కుల సందీప్ ప్రధాన కార్యదర్శి ఎన్. ఎల్. వరప్రసాద్ శ్రీ నల్లపోచమ్మ ఆలయ చైర్మన్ పి.బాలకృష్ణ మరియు యజన సంఘం కార్య వర్గ సభ్యులు మరియు బస్తీ నివాసు అనంతరం క్రీడలు పాల్గొన విజేతలు బహుమతాలు అందజేసారు



గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి: భారత దేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భగవాన్‌దాస్ బాడాలో జెండా ఎగురవేసిన కాంగ్రెస్ నాయకులు ఎస్.ధన్‌రాజ్ సహేద్ అన్సారీ, రాజు, యోగేష్ యాదవ్‌లు తదితరులు పాల్గోన్నారు.





కేసముద్రం మండలం: తెలంగాణా ప్రభుత్వం సీఎం సలహాదారు వేము నరేందర్‌రెడ్డి స్వగ్రామం అర్పణపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వేము నరేందర్‌రెడ్డి అనంతరం చిన్నారులు ఉత్సాహంగా చేసిన ప్రదర్శనలు వీక్షించడం జరిగింది.



గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి: భారత దేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హిందీ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసిన కె, శ్రీనివాస్, క్రాంతి, సైలేందర్ లడ్డూ, క్రాంతి, మురళి, శ్యామ్ విజయ్, వినయ్, ప్రమూద్, రవి, ఆశిష్, సూరి, శ్రీధర్ దత్తా, సన్నీ, ముఖేష్ విజయరాజ్ మరియు స్థానిక ప్రజలు

## జిల్లాలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 26 :** 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మంచిర్యాల జిల్లాలో ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి.చంద్రయ్య,డి.సి.పి.ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ



వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిని వివరించారు.అనంతరం ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు.ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ తో కలిసి కులాంతర వివాహ పథకం కింద ఒక్కొక్క జంటకు 2 లక్షల 50 వేల రూపాయల చొప్పున 3 సంవత్సరాల పాటు ఫిక్స్ డిపాజిట్ చేసిన బాండ్లను 5 జంటలకు అందజేశారు. వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 9 మంది అర్హులైన రైతులకు రాయితీపై పవర్ క్నాప్సాక్ స్ప్రేయర్లు, రోటవేటర్లు,పవర్ టిల్లర్లు అందజేశారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు,యువత, విద్యార్థినీ, విద్యార్థులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబ అడ్వకేట్ కు ఎలక్ట్రికల్ స్కూటీ అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 26 :** మంచిర్యాల జిల్లాలోని కాసిపేట గ్రామం నుండి ఇటీవల తెలంగాణ హైకోర్ట్ అడ్వకేట్ గా ఎన్రోల్ కాబడిన నిరుపేద కుటుంబానికి చెందిన దావనపెల్లి రుచిత కి తను ప్రాక్టీస్ చేయడానికి లక్షెట్టిపేట కోర్టుకి రావడానికి రవాణా ఇబ్బందిగా ఉండి అని తెలుపగా వెంటనే స్పందించి పి ఎస్ ఆర్ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ కాజీపేట వారు స్కూటీ కొనిస్తామని గత నెలలో మాట ఇచ్చి నెల రోజుల వ్యవది కూడా పూర్తి కాకముందే కమిటీ వారి సహకారంతో ఈ వీ స్కూటీ కొనుగోలు చేసి మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో కాంగ్రెస్ నాయకులు మంతెన జగన్మోహన్ రావు,ఆర్ జి పి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి చేతుల మీదుగా రుచితకి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు లక్కాకుల సృజన్ కుమార్,పీ.ఏ శ్రీధర్,మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్,కిషోర్,కాసిపేట గ్రామ నాయకులు ఆవుల శ్రీనివాస్,తీగల జీవన్ పాల్గొన్నారు.స్కూటీ కొనుగోలు చేయడానికి కాసిపేట గ్రామానికి చెందిన యువకులు భీమనాధులు మల్లేష్,తీగల హరీష్,తీగల జీవన్, అవుల శ్రీనివాస్,చీపిరిషెట్టి నితిన్,కళ్లెం సంజయ్ లు సహకారం అందించారని కాసిపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్కాకుల సృజన్ కుమార్ తెలిపారు మునుముందు కమిటీ సహకారంతో మరిన్ని సేవ కార్యక్రమాలు చెపడతామని తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com